జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :75 పేజీలు 8 వెల : 5 శనివారం 29 నవంబర్ 2025

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ TV చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు
మండలాల వారిగా విలేకరులు కావలెను

జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV
Contact : 94401 40418, 63038 17489

## ఇమ్రాన్ మరణంపై పుకార్లు



2లో..

ఆందోళనలో కుటుంబ సభ్యులు

జైలుకు అనుమతించకపోవడంపై హైకోర్టులో పిటిషన్లు






# రాజధాని కోసం మరో 16వేల ఎకరాలు

**ల్ఆయండ్ పూలింగ్‌లో చేపట్టడానికి సిద్ధం**

**ఎపి కేబినేట్ భేటీలో నిర్ణయం**

**రైతుల అనుమతితోనే సేకరిస్తామన్న మంత్రి నారాయణ**

అమరావతి:చంద్రబాబు సారథ్యం లోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని అమరావతి ప్రాంతంలో రెండో విడత ల్యాండ్ పూలింగ్ చేపట్టాలని రాష్ట్ర కేబినెట్‌లో ఆమోదం తెలిపింది. సిఎం చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేబినెట్ భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. వివిధ అవసరాలు, భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ దశలో మరో16 వేల ఎకరాల సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన పక్రియపై ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. మొదటి దశలో ప్రభుత్వ భూమి16 వేల ఎకరాలు సీఆర్డీఏకు ప్రభుత్వం అప్పగించింది. రాజధాని అమరావతి కోసం మొత్తం 50 వేల ఎకరాలు రైతుల నుంచి భూ సమీకరణ చేపట్టాలని ప్రభుత్వం భావించింది. మొదటి దశలో రైతుల నుంచి 34 వేల ఎకరాల సమీకరణ.. రెండో దశలో మరో 16 వేల ఎకరాలపై కసరత్తు చేస్తోంది. త్వరలో ల్యాండ్ పూలింగ్‌కు సంబంధించిన నోటిఫికేషన్‌ను సీఆర్డీఏ విడుదల చేయనుంది. మొత్తం ప్రభుత్వ భూమి, రైతుల వద్ద నుంచి తీసుకున్న భూమితో కలిపి 74 వేల ఎకరాలలో రాజధాని నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టనుంది. రెండో విడత భూ సమీకరణకు సంబంధించి 7 గ్రామాల్లో భూ సేకరణ చేయనుంది. వైకుంఠపురంలో 3,361 ఎకరాలు, పెదమద్దూరులో 1,145 ఎకరాలు, ఎండ్రాయిలో 2,166 ఎకరాలు, కర్లపూడిలో 2,944 ఎకరాలు, వడ్డమానులో 1,913 ఎకరాలు, హరిశ్చంద్రపురంలో 2,418 ఎకరాలు, పెదపరిమిలో 6,513 ఎకరాల భూ సమీకరణకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. ప్రభుత్వ అసైన్డ్ భూములతో కలిపి మొత్తం 20, 494 ఎకరాల భూ సేకరణ ద్వారా సీఆర్డీఏ తీసుకోనుంది.

## అమరావతి పునర్నిర్మాణం
# సంతోషదాయకం

- అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం
- రాజధాని నిర్మించిడం మూమూలు విషయం కాదు
- రాజధ్యానిలో బ్యాంకులన్నీ ఒకేచోటకు రావడం సంతోషం
- రైతులకు అండగా కార్యకలాపాలు సాగాలని ఆర్థికమంత్రి ఆకాంక్ష
- అమరావతిలో పుల బ్యాంకులకు నిర్మలాసీతారామన్ శంకుస్థాపన

2లో..

అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం లాంటింది. ఇంత పెద్ద నగరానికి ఆర్థికంగా భరోసా ఉండాలన్న నిర్ణయంతోనే ఇవాళ పీఎస్‌యూ సంస్థలు ప్రధాన కార్యాలయాలు వస్తున్నాయి. 5 ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా సంస్థలు ఇక్కడ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాయి.

- ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పనితీరు అద్భుతం
- మోడీ అండతో అమరావతి పునర్నిర్మాణం గత పాలకుల విధ్వంసంతో ఆగిపోయిన రాజధాని
- బ్యాంకింగ్ రంగ సంస్థల రాకతో ఆర్థిక పరిపుష్టి
- వేలాదిమందికి ఉద్యోగావకాశాలకు ఆస్కారం
- రాయలసీమకు వృధాజలాలలు తరలిస్తాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి



2లో..

అభివృద్ధి కనిపించేలా
## కూటమి కృషి

ఆర్థిక సంస్థలు ఒకేచోటకు రావడం శుభపరిణామం

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి



2లో..

## రైతుల త్యాగం.. అమరావతి

- వైసిపి విధ్వంసక ధోరణితో రైతుల మృతి
- విశాఖ ప్యాలెస్ కట్టుకుని ఊరేగాలనుకున్న జగన్
- మూడు రాజధానుల డ్రామాతో ఒక్క ఇటుకా పేర్చలేదు
- కార్యక్రమంలో మంత్రి లోకేశ్ విమర్శలు




# మన సుదర్శన చక్రం..
## శత్రువులను నాశనం చేస్తుంది

- బెదిరింపులకు ఆధునిక భారత్ లొంగదు
- మన రక్షణ కవచం సుదర్శన చక్రం
- ఉడిపి పర్యటనలో ప్రధాని మోడీ

మన జాతీయ విధానాన్ని అవి నిర్దేశిస్తాయి. ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలని కృష్ణుడు బోధించాడు. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్', 'సర్వజన్ హితయ' అనే నినాదాలు గీత నుంచి స్ఫూర్తి పొందినవే. మహిళల రక్షణపై శ్రీ కృష్ణుడి సందేశమే.. రిజర్వేషన్ల చట్టానికి మార్గనిర్దేశనం అన్నారు..

# జనవరి 1న ఆయుధాలు విడిచి లొంగిపోతాం



**భద్రాచలం:** మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. ఎంఎంసీ (మహారాష్ట్ర–మధ్యప్రదేశ్–ఛత్తీస్‌గఢ్) జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖను విడుదల చేశారు. జనవరి 1న ఆయుధాలను విడిచి లొంగిపోతామని అందులో పేర్కొన్నారు. ఒక్కొక్కరు బదులుగా అందరం ఒకేసారి లొంగిపోతామని తెలిపారు. మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల, ఆశన్న లొంగుబాటు, హిడ్మా ఎన్‌కౌంటర్‌తో పార్టీ బలహీనమైందని పేర్కొన్నారు. మిగతావారు లొంగిపోవాలన్న కేంద్రం విజ్ఞప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. 2026 జనవరి 1న సాయుధ పోరాటాన్ని విరమించుకుంటామన్నారు. ఆయుధాలు అప్పగించి ప్రభుత్వ పునరావాసాన్ని అంగీకరిస్తామని చెప్పారు. తమకు సహకరించే రాష్ట్రంలో లొంగిపోవడానికి సిద్ధమని పేర్కొన్నారు. అందరూ లొంగిపోయే వరకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రభుత్వాలు సంయమనం పాటించాలని కోరారు. జనజీవన స్రవంతిలో కలిసేందుకు తమకు కొంత సమయం కావాలని గతవారం మావోయిస్టులు లేఖ రాసిన సంగతి తెలిసిందే.



# హైదరాబాద్ రైల్వే స్టేషన్ల అభివృద్ధి: కిషన్ రెడ్డి

హైదరాబాద్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వచ్చే ఏడాదిలో పూర్తవుతాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను అధికారులతో కలిసి శుక్రవారం కేంద్రమంత్రి పరిశీలించారు. హైదరాబాద్‌లోని అన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు పూర్తి చేసి వచ్చే ఏడాది అందుబాటులోకి తెస్తామన్నారు. హైటెక్ సిటీతో పోటీపడే విధంగా అక్కడి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. రూ.35 కోట్లతో రెండు విడతలుగా పనులు జరుగుతున్నాయని, వచ్చే ఫిబ్రవరిలోపు తొలి విడత పూర్తవుతాయన్నారు. సంక్రాంతి సందర్భంగా 16 ప్రత్యేక రైళ్లు ఇక్కడ ఆపుతామని పేర్కొన్నారు.

## కో..అంటే కోకాపేట .. కోట్లల్లో ఎకరం..




2లో..

తాజాగా ఎకరం 151 కోట్లకు అమ్మకం

నియోపోలీస్ ప్లాట్ల వేలంలో రికార్డుస్థాయి ధరలు



# అయ్యప్ప భక్తులకు శుభవార్త

ఇరుముడితో ప్రయాణానికిఎయిర్‌పోర్ట్ అథారిటీ అనుమతి

ఉదయం
ఎడిటర్ : సి. శేఖర్ యం

# అమరావతి పునర్నిర్మాణం సంతోషదాయకం




అమరావతి: రాజధానిలో 25 బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు లోకేష్, నారాయణ హాజరయ్యారు. రాజధాని సీడ్ యాక్సెస్ రహదారి పక్కన సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద మొదటి బ్లాక్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలా సాతీరామన్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రీస్టార్ట్ చేయటం సంతోషం. దేశంలో ఒక కొత్త రాజధాని నగరం నిర్మించటం సామాన్యమైన విషయం కాదు. నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోదీ కూడా సహకరిస్తున్నారు. అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం లాంటింది. ఇంత పెద్ద నగరానికి ఆర్థికంగా భరోసా ఉండాలన్న నిర్ణయంతోనే ఇవాళ పీఎస్‌యూ సంస్థలు ప్రధాన కార్యాలయాలు వస్తున్నాయి. 5 ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా సంస్థలు ఇక్కడ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాయి. ఫై÷నాన్షియల్ డిస్ట్రిక్ట్ లో ఒకే చోట బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు ఉండటం అభినందనీయం అని నిర్మల అన్నారు.రాజధాని నిర్మాణంలో రైతుల త్యాగాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదు. బ్యాంకులన్నీ రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవటం బాధ్యత. బ్యాంకులు కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలు ఇవ్వడానికే పరిమితం కావొద్దు. దానిని మించి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని సూచించారు. 25 కోట్ల మందిని ఇప్పటి వరకూ దేశంలో దారిద్ర్యరేఖ నుంచి బయటకు వచ్చారు. ధ్యతరగతి ఆస్పిరేషన్స్ కూడా పెద్ద ఎత్తున పెరుగుతున్నాయి.రైతులు దేశానికి పౌష్టికాహారం అందిస్తున్నారు. మహారాష్ట్ర నుంచి అరటి, తమిళనాడు నుంచి కొబ్బరి ఢిల్లీ , ముంబై లాంటి ప్రాంతాలకు రైళ్లలో తరలుతున్నాయి. అలాగే ఇతర పంటలకూ ఈ తరహా మార్కెటింగ్ సౌలభ్యాలు ఉంటే వారికి ఆర్థిక ప్రయోజనాలు అందుతాయన్నారు. రాయలసీమలో ఉన్న 9 జిల్లాల నుంచి ఉద్యాన ఉత్పత్తులు ఇతర రాష్ట్రాల మార్కెట్ లకు తరలించడానికి బ్యాంకులు సహకరించాలి.కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల రుణం ద్వారా ఇది సరిపోదు. ప్యాకింగ్, కోల్డ్ చెయిన్ లాంటి పరిశ్రమల్ని కూడా ప్రోత్సహించాలని గుర్తుంచుకోండి. భవిష్యత్ ఆలోచనలు, సమీకృత ఐడియాలను బ్యాంకులు కలిగి ఉండాలి.గతంలో మహిళల్ని బీమా ఏజెంటుగా మార్చేందుకు మహిళా సఖి పేరిట కార్యక్రమం ప్రారంభిస్తే అద్భుత ప్రయోజనాలు వచ్చాయి.ఎప్పుడు ఆంధప్రదేశ్ గురించి మాట్లాడినా ప్రధాని మోదీ తక్షణం అమోదిస్తారు. విభజన తర్వాత ఇబ్బందులు ఎదుర్కొన్న ఆంధప్రదేశ్‌కు పూర్తిగా సహకరించాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. క్వాంటం వ్యాలీ, ఏఐ ప్రాజెక్టుల కోసం జిల్లాల్లో ఏఐ శిక్షణ పొందేలా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. కేవలం ఐటీ గురించే కాదు ఆస్ట్రో ఫిజిక్స్ గురించి కూడా కేంద్రం ఆలోచిస్తోంది.. ఏపీ ప్రభుత్వంతో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ సంస్థ ఇవాళ ఒప్పందం చేసుకోవటం సంతోషకరం. ఏడాదిన్నరలో ఏపీ ఫ్యూచరిస్టిక్ కేపిటల్

నగరం అవుతుంది. అమరాతిలో కాస్మోస్ ఎ÷-లానెటోరియం నిర్మించాలని కోరుతున్నా. ఆచార్య నాగార్జునుడు లాంటి శాస్త్రీయ పరిశోధకులు నివసించిన ప్రాంతం ఇదని గుర్తు చేశారు.రేర్ ఎర్త్ మినరల్స్ పై కూడా కేంద్రం ఓ కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఈ రంగంలో కూడా ఏపీ పనిచేయాలని కోరుతున్నానని ఆమె అన్నారు.

# అభివృద్ధి కనిపించేలా కూటమి కృషి



అమరావతి: పరుగులు తీస్తున్న అభివృద్ధి ప్రజలందరికీ కనిపించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆర్థిక లావాదేవీల కేంద్రంగా అమరావతి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేయటం శుభసూచికం అన్నారు. బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలు ఒకే చోట ఉండటం అరుదు. అది అమరావతి సాధించింది. ఈ కేంద్ర కార్యాలయాలన్నీ ఒకే చోట ఉండటం ఆర్థికంగా అందరికీ ప్రయోజనం కూడా అని అన్నారు. రూ.1334 కోట్ల వ్యయంతో ఈ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటవుతున్నాయి. బ్యాంకులు వేస్తున్న ఈ పునాదులు అమరావతి ఆర్థిక భవిష్యత్ నిర్మాణానికి కీలకం. సీఎం చంద్రబాబుపై ఉన్న విశ్వాసంతో రైతులు రాజధాని కోసం భూములు ఇచ్చారని గుర్తు చేశారు. అమరావతి పునర్నిర్మాణం కోసం, పోలవరం కోసం, స్టీల్ ప్లాంట్ కోసం నిధులు ఇచ్చి సహకరించిన కేంద్రానికి ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ ను అడుగడుగునా ఆదుకుంటున్న ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రికి పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజధాని రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

# రైతుల త్యాగం..అమరావతి



అమరావతి: దేవతల రాజధాని.. రైతుల త్యాగం.. అమరావతి అని మంత్రి నారా లోకేష్ అన్నారు. అమరావతిలో బ్యాంకుల కార్యాలయాల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం విధ్వంసం చేయాలని చూసిందని ఆరోపించారు. మూడు రాజధానులని చెప్పి ఒక్క ఇటుక కూడా వేయలేదని విమర్శించారు. ఒక్క వ్యక్తి నివాసానికి రూ.700 కోట్లు పెట్టి విశాఖలో ప్యాలెస్ కట్టారని ఎద్దేవా చేశారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా జై అమరావతి నినాదంతో ముందుకెళ్లామన్నారు. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని అని ఆనాడు పోరాటం చేశామన్నారు. జై అమరావతి అన్నందుకు రైతులపై కేసులు పెట్టారు అని తెలిపారు. 1631 రోజులు అమరావతి ఉద్యమం నడిచింది. 270 మంది రైతులు ప్రాణాలు కోల్పోవడం చూశాం. సుమారుగా 3 వేల మంది రైతులపై ఆనాడు కేసులు పెట్టారు. రాజధాని కోసం స్వచ్ఛందంగా రైతులు భూములు ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో అమరావతి పనులు వేగంగా సాగుతున్నాయి. స్త్రీ శక్తి అంటే నాకు గుర్తొచ్చే మొదటి వ్యక్తి నిర్మలా సీతారామన్. ఆమె పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యులకు సరైన సమాధానం చెబుతారు. వరుసగా 8 కేంద్ర బడ్జెట్‌లు ప్రవేశపెట్టారు. ఆమె జీవితం మనకు ఒక పాఠం అని లోకేశ్ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ పనులు పునఃప్రారంభించి జెట్ స్పీడ్ లో నిర్మాణాలు జరుగుతున్నాయి. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సింప్లిసిటీకి హ్యాట్సాఫ్ మంగళగిరి చేనేత వస్త్రాలను ధరించి ప్రమోట్ చేసినందుకు ఆమెకు ధన్యవాదాలు. ఎపీ ఏ సాయం కోరినా ఆర్థిక మంత్రి సహకారం అందిస్తున్నారు. పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వటంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ ను కూడా ఆదుకున్నారు. భారత్ లో అతిపెద్ద డేటా సెంటర్ గూగుల్ విశాఖకు వస్తోంది. దీనికి అండగా ఆమె నిలిచారు.15 బ్యాంకులు, బీమా కంపెనీలు రూ.1334 కోట్లతో తమ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాయి. రాజధానిలోని ÷నాన్షియల్ డిస్ట్రిక్ట్ లోని బ్యాంక్ స్ట్రీట్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా లావాదేవీలకు ఈ కార్యాలయాలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు.

# కెసిఆర్ దొంగదీక్షలతో తెలంగాణ రాలే

హైదరాబాద్: తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన దీక్ష కారణంగానే తెలంగాణ రాలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా తీసుకున్న నిర్ణయం వల్లనే తెలంగాణ సాకారమయ్యిందన్నారు. అంతేగానీ కెసిఆర్ దొంగ దీక్షలతో కాదని సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారంఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదన్నారు. దీక్ష పేరుతో కేసీఆర్ ఎనిమిది రోజులు ఫ్లూయిడ్స్ తీసుకున్నారని.. దీక్ష పేరుతో కేసీఆర్ నాటకం చేశారని ఆరోపించారు. కేసీఆర్ దీక్ష చేసిన సమయంలో డాక్టర్స్ ఇచ్చిన రిపోర్టులను కేటీఆర్‌కు పంపుతామని పీసీసీ చీఫ్ అన్నారు. కేసీఆర్ దీక్షతో తెలంగాణకు వచ్చింది ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో చనిపోయింది ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలని తెలిపారు. కేసీఆర్ దీక్ష విరమిస్తే విద్యార్థులు పోరాటాన్ని కొనసాగించారని అప్పటి సంగతులను గుర్తుచేశారు. విద్యార్థుల ఆవేదన చూసి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని తెలిపారు. కిరోసిన్ పోసుకున్న హరీష్ రావుకి అగ్గిపెట్టె దొరకలేదా అని ప్రశ్నించారు. ఫ్లూయిడ్స్ తీసుకుని ఐరోమ్ షర్మిల 16 ఏండ్లు దీక్ష చేశారన్నారు. ఉనికి కోల్పోయిన బీఆర్ఎస్ కోట్లాది రూపాయలతో దీక్షా దివాస్ చేస్తోందని విమర్శించారు. తెలంగాణ కోసం దీక్ష చేసినట్లు కేసీఆర్ నాటకం ఆడారని.. ఇప్పుడు దీక్షా దివాస్ పేరుతో మళ్ళీ సెంటిమెంట్ రగిల్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దీక్షా దివాస్‌ను పక్కన పెట్టి సోనియా గాంధీకి పాలాభిషేకాలు చేయాలని హితవుపలికారు. తెలంగాణలో కేసీఆర్, ఆయన పార్టీకి నూకలు చెల్లిపోయాయని భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ముగిసిన అధ్యాయమని కేసీఆర్‌కు అర్థమైందని.. అందుకే ఆయన బయటకు రావడం లేదంటూ కామెంట్స్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై మహేష్ గౌడ్ స్పందిస్తూ.. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కోర్టుకు వెళ్తామన్నారు. ఇంద్రా సహానీ, కృష్ణమూర్తి కేసులను ఛాలెంజ్ చేస్తామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశం ముగిసిపోలేదని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల పెంపు కోసం బీజేపీ అడ్డు పడుతోందని ఆరోపించారు. ఈ విషయంపై బీసీ నాయకులు.. బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల ఇండ్లకు వెళ్ళి ప్రశ్నించాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడాలని ఎంపీలకు విన్నవించినట్లు తెలిపారు. హిడ్మా, గణపతి ప్రజాసేవ కోసం త్యాగం చేశాని పీసీసీ చీఫ్ అన్నారు. లొంగిపోదామని వచ్చే మావోయిస్టులకు అవకాశం ఇవ్వాలన్నారు. లొంగిపోదాం అనుకునే మావోయిస్టులు తెలంగాణకు రావచ్చని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ వాళ్లు మతం పేరుతో విషం నింపుతున్నారని మండిపడ్డారు. మతాల పేరుతో చిచ్చు పెట్టినన్ని రోజులు ఇండియా ముందుకు పోదని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు.

# కో..అంటే కోకాపేట ..కోట్లల్లో ఎకరం..




హైదరాబాద్: భూమిలో బంగారం పండుతుందని అంటుంటారు. కానీ భూములు బంగారమయ్యాయని ఇప్పుడు నిరూపితం అయ్యింది. హైదరాబాద్ లో భూముల విలువ బంగారాన్ని మించి పెరిగిపోయి రికార్డు సృష్టిస్తున్నాయి. కోకాపేట్ పరిసర ప్రాంతాల్లో కోట్లు పలుకుతున్నాయి. శుక్రవారం నిర్వహించిన ఈ వేలంలో కోకాపేట నియోపోలీస్ భూములు రికార్డు స్థాయి ధర పలికాయి. రెండో విడత వేలంలో ఎకరాకు ఒకటి కాదు రెండు కాదు ఏకంగా.. 151 కోట్ల రూపాయలు పలికి హెచ్ఎండిఎకు కోట్లు కురిపించాయి. రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం కోకాపేటలో భూములు.. కో అంటే కోట్లు పలుకుతున్నాయి. శుక్రవారం హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలో కోకాపేటలోని నియోపొలిస్ లేఅవుట్‌లో నిర్వహించిన ఈ-వేలంలో ఎకరం రూ.151.25 కోట్ల రికార్డు ధర పలికింది. నియోపోలిస్‌లోని ప్లాట్ నంబర్ 15, 16లోని 9.06 ఎకరాలను ప్రభుత్వం వేలం వేయగా.. రూ.1,353 కోట్ల ఆదాయం లభించింది. హైదరాబాద్ కోకాపేట్ లో ఉన్న భూముల రెండో విడత ఈ-వేలం శుక్రవారం ముగిసింది. నియోపోలిస్ దగ్గర ఉన్న ప్లాట్ నెంబర్ 15 లో ఎకరానికి 151 కోట్ల 25 లక్షలు పలికిన ఎకరం ధర పలికి రికార్డు సృష్టించింది. అదే విధంగా ప్లాట్ నెంబర్ 16 లో ఎకరం ధర 147 కోట్ల 75 లక్షలు పలికింది.రెండో విడత వేలంలో భాగంగా 9.06 ఎకరాల భూమిని వేలం వేసిన ఊఓఅం .. 1,3 కోట్ల 52 లక్షల ఆదాయాన్ని పొందింది. ఎ÷-లాట్ నెంబర్ 15 లో 4.03 ఎకరాలకు గాను 609 కోట్ల 55 లక్షలు పొందినట్లు ఊఓఅం అధికారులు తెలిపారు. అదే విధంగా ఎ÷-లాట్ నెంబర్ 16 లో 5.03 ఎకరాలకు గాను 743 కోట్లు పొందినట్లు పేర్కొన్నారు. నవంబర్ 25న జరిగిన మొదటి విడత వేలంలో రికార్డు స్థాయిలో ఎకరానికి 137.25 కోట్లు పలికిన సంగతి తెలిసిందే.. కోకాపేట నియోపోలిస్ లో 29 ఎకరాలతో పాటు మూసాపేట దగ్గర ఉన్న 16 ఎకరాల భూములకు వేలం వేసేందుకు సిద్ధమైంది

హెచ్ఎండీఏ.డిసెంబర్ 3, 5 తేదీల్లో మిగతా ఎ÷-లాట్లకు ఈ వేలం జరగనుంది. కోకాపేట్ నియోపోలీస్ ప్లాట్లకు ఎకరానికి 99 కోట్లు,

కోకాపేట గోల్డెన్ మైల్ ప్లాట్లకు 70 కోట్లు, మూసాపేట్ ప్లాట్ల కు 75 కోట్ల చొప్పున ప్రారంభ ధరను నిర్ణయించింది హెచ్ఎండీఏ. కోకాపేటలోని నియోపోలిస్ లేఅవుట్‌లో ప్లాట్లను కొనుగోలు చేసే వారికి ఆకాశమే హద్దుగా ఎన్ని ఫ్లోర్లయినా నిర్మించుకునేందుకు అనుమతులు ఇస్తారు. ఈ లేఅవుట్‌లో అత్యాధునిక సదుపాయాలతో అభివృద్ధి చేశారు. దాదాపు 300 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు.40 ఎకరాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించారు.

# బీసీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం



హనుమకొండ: బీసీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపి ఈటల రాజేందర్ విమర్శించారు. ఓట్ల కోసం ఆ పార్టీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్లపై వెనక్కి తగ్గినందుకు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన డిమాండ్ చేశారు. తమకు అన్యాయం చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీసీలు కత్తులు నూరుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామాల్లో పూర్తి వ్యతిరేకత ఉందని.. ఇక, భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు గెలిచే అవకాశమే లేదని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతున్నాయని చెప్పారు. గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి జరగాలంటే భాజపాతోనే సాధ్యం. స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం సరిగా చేయలేదు. కుల ధ్రువీకరణ పత్రం కోసం సర్వర్లు పని చేయక అభ్యర్థులు ఇబ్బంది పడుతున్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను

కాంగ్రెస్ తుంగలో తొక్కింది. బీసీ రిజర్వేషన్లపై డ్రామాలాడింది. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎంపీ ఈటల తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులకు గుర్తులు ఉండవని.. గెలిచిన వారిని కాంగ్రెస్ నుంచి గెలిచారని చెప్పుకుందామని భావిస్తున్నారేమో అంటూ సందేహం వ్యక్తం చేశారు. కానీ కాంగ్రెస్ చేసిన మోసానికి బీసీలు కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని...హామీ ఇచ్చేటప్పుడు తెలియదా? అంటూ అధికార పార్టీ నేతలపై నిప్పులు చెరిగారు. బీసీల జనాభా ఎంతో తేల్చకుండా రిజర్వేషన్లు ఎలా చేస్తారంటూ కాంగ్రెస్ సర్కారును ఆయన సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నాడు బీఆర్ఎస్ భూములు లాక్కున్నట్టే నేడు కాంగ్రెస్ పార్టీ లాక్కుట్టుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ భూ కుంభకోణాల కు హద్దు లేదు.. దీనికి మూల్యం చెల్లించక తప్పదంటూ ఎంపీ ఈటల హెచ్చరించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలోనే అధిక భూములు లాక్కుంటున్నారంటూ సోదాహరణగా వివరించారు. భూముల కోసమే జీహెచ్ఎంసీ పరిధి విస్తరించినట్లు అయితే.. దాని కంటే దరిద్రం ఇంకోటి లేదని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# ఇమ్రాన్ మరణంపై పుకార్లు

ఇస్లామాబాద్: పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మరణ పుకార్ల వేళ ఆయన సోదరి అలీమా ఖాన్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. జైల్లో ఉన్న తన సోదరుడు ఇమ్రాన్ ఖాన్‌ను కలవడానికి అనుమతి నిరాకరించడంతో అడియాలా జైలు సూపరింటెండెంట్, ఇతరులపై ఇస్లామాబాద్ హైకోర్టులో కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు. రావల్పిండిలోని అడియాలా జైల్లో ఇమ్రాన్ ఖాన్‌ను వారానికి రెండుసార్లు కలిసేందుకు మార్చి 24న కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఆమె న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి మంగళ, గురువారాల్లో కలిసేందుకు అనుమతి ఇవ్వాలని న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు ఇప్పటినప్పటికీ జైలు అధికారులు వాటిని పాటించడం లేదని పేర్కొన్నారు. తన సోదరుడి శ్రేయస్సు, అతని చట్టపరమైన హక్కులు, జైల్లో అతని పట్ల అమానవీయంగా వ్యవహరించడం గురించి తీవ్రంగా ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. న్యాయస్థానం ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా అమలు చేయకపోవడంతోనే కోర్టు ధిక్కార చర్యలను కోరినట్లు ఆమె పిటిషన్‌లో స్పష్టం చేశారు. వెంటనే తన సోదరుడిని కలిసేందుకు అనుమతించేలా అడియాలా జైలు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అధికార దుర్వినియోగం, అవినీతి కేసుల్లో 2023 నుంచి రావల్పిండిలోని అడియాలా జైల్లో ఉన్న ఇమ్రాన్ ఖాన్ కొన్ని వారాల నుంచి బయటికి కనిపించడం లేదు. భద్రతా కారణాలు చెబుతూ జైలు అధికారులు అతని కుటుంబీకులను కూడా కలవనివ్వడం లేదు. దీంతో ఇమ్రాన్ ఖాన్‌ను జైల్లో చంపేశారంటూ ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఇమ్రాన్ ఖాన్ ముగ్గురు సోదరీమణులు అలీమా ఖాన్, నోరీన్ నియాజీ, డాక్టర్ ఉజ్మా ఖాన్‌తో పాటు పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పిటిఐ) మద్దతుదారులు అతన్ని కలవడానికి చాలాసార్లు ప్రయత్నించారు. కానీ జైలు అధికారులు ఒక నెలకు పైగా అనుమతిని నిరాకరిస్తూ వస్తున్నారు. చివరకు ఖైబర్-పఖ్తున్ఖ్వా ముఖ్యమంత్రి సోహైల్ అఫ్రిది కూడా జైల్లో ఇమ్రాన్‌ను కలవడానికి ప్రయత్నించినా అనుమతి ఇవ్వలేదు. దీంతో ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్య పరిస్థితిపై ఆందోళనలు పెరిగిపోయి పీటీఐ కార్యకర్తలు రోడ్డు ఎక్కడంతో పాక్‌లో ఉద్రిక్తతలు చెలరేగాయి. ఈ క్రమంలో ఇమ్రాన్ ఖాన్ చనిపోలేదంటూ అతడి మరణ పుకార్లను అడియాలా జైలు అధికారులు తీవ్రంగా ఖండించారు. అతడు ఆరోగ్యం ఉన్నారని వివరణ ఇచ్చారు. డిసెంబర్ 2వ తేదీన కుటుంబ సభ్యులను ఇమ్రాన్ కలిసేందుకు అనుమతి ఇస్తామని తెలిపారు. అయినప్పటికీ ఇమ్రాన్ మరణ పుకార్లు పాకిస్తాన్ను కుదిపేస్తున్నాయి. తమ నాయకుడిని చూపించాలని డిమాండ్ చేస్తూ పీటీఐ మద్దతుదారులు అడియాలా జైలు దగ్గరకు భారీగా చేరుకుంటుండటంతో జైలు పరిసరాలు హై టెన్షన్ నెలకొంది. ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ఇమ్రాన్ ఖాన్ ఉన్న జైలు వెలుపల దాదాపు 700 మంది భద్రతా సిబ్బందిని మోహరించారు.

# మన సుదర్శన చక్రం.. శత్రువులను నాశనం చేస్తుంది

ఇంటర్నెట్ డెస్క్: నయా భారత్ ఎలాంటి బెదిరింపులకు తలొగ్గదని, పౌరుల రక్షణ కోసం ఎంత దూరమైనా వెళ్తుందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. కర్ణాటక పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. శుక్రవారం ఉడుపిలోని ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా లక్ష కంఠ భగవద్గీత పఠనంలో పాల్గొని గీతా పారాయణం చేశారు. అనంతరం భక్తులు, గాయకులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు."గీతలో శ్రీకృష్ణుడి బోధనలు ప్రతి యుగానికి సంబంధించినవి. మన జాతీయ విధానాన్ని అవి నిర్దేశిస్తాయి. ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలని కృష్ణుడు బోధించాడు. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్', 'సర్వజన్ హితయ' అనే నినాదాలు గీత నుంచి స్ఫూర్తి పొందినవే. మహిళల రక్షణపై శ్రీ కృష్ణుడి సందేశమే.. రిజర్వేషన్ల చట్టానికి మార్గనిర్దేశనం. శాంతి, సత్యాన్ని సాధించడం కోసం అవసరమైతే దురాగతాలకు పాల్పడే వారిని అణచివేయాలని గీత మనకు బోధిస్తుంది" అని మోదీ తెలిపారు.భారత్ వైపు అగ్రదేశాల చూపు"గతంలో ఉగ్రదాడులు జరిగినప్పుడు అప్పటి ప్రభుత్వాలు ఏమీ చేయకుండా చూస్తుండిపోయాయి. కానీ, నయా భారత్ అలా కాదు. ఎవరి ముందు తలవంచదు. దేశ రక్షణ విషయంలో ఎన్నటికీ వెనుకడుగు వేయదు. ఆపరేషన్ సిందూర్‌లో మన సంకల్పాన్ని ప్రపంచం చూసింది. మన మిషన్ సుదర్శన చక్ర.. శత్రువులను నాశనం చేస్తుంది" అని మోదీ వెల్లడించారు. శ్రీకృష్ణుడి స్ఫూర్తితో దేశానికి సుదర్శన చక్ర భద్రతా కవచాన్ని ఏర్పాటు చేయనున్నట్లు గతంలో ప్రధాని తెలిపిన సంగతి తెలిసిందే. రాబోయే పదేళ్లలో దేశంలోని అన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో సాంకేతిక ఆధారిత వ్యవస్థల ద్వారా పూర్తిస్థాయి సురక్షా కవచం ఏర్పాటు చేయడమే ఈ మిషన్ ఉద్దేశం.

మోదీ అర్జునుడు..అంతకుముందు ఉడుపిలో మోదీ రోడ్ షో నిర్వహించారు. అనంతరం కృష్ణ ఆలయానికి చేరుకున్న ప్రధానికి పుతిగే మఠాధిపతి సుగుణేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో అష్ట మఠాధిపతులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కనకన కిండి (కిటికీ) నుంచి శ్రీకృష్ణుడి మూలవిరాట్‌ను మోదీ దర్శించుకున్నారు. అనంతరం లక్ష కంఠ భగవద్గీత పారాయణంలో ప్రధాని పాల్గొన్నారు. గీతలోని 10 శ్లోకాలను ఆయన అలవోకగా పఠించారు. ఈ సందర్భంగా మఠాధిపతి మాట్లాడుతూ ప్రధానిపై ప్రశంసలు కురిపించారు. మోదీ అర్జునుడంటూ కొనియాడారు. ప్రధాని సేవలను ప్రశంసిస్తూ.. 'భారత భాగ్య విధాత' అనే బిరుదును ప్రదానం చేశారు.

# తెలంగాణ ఈగిల్ భారీ ఆపరేషన్

హైదరాబాద్: డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను మార్చేందుకు ఈగల్ టీమ్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో తెలంగాణ ఈగల్ టీమ్, ఎన్‌సీబీ, ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు సంయుక్తంగా జరిపిన ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. న్యూఢిల్లీలోని 20 ప్రాంతాల్లో.. గడువు తీరిన 50 మందికిపైగా నైజీరియన్లు ఉంటున్నట్లు గుర్తించింది. వారిని ఈ టీమ్ అదుపులోకి తీసుకుంది. నోయిడా, గ్వాలియర్, విశాఖపట్నం తదితర నగరాల్లో ఈ డ్రగ్స్‌తో సంబంధాలు ఉన్న కీలక నిందితులను అరెస్ట్ చేసింది.

నాలుగు ప్రాంతాల్లో 5,340 ఎక్స్ సిటీ మాత్రలు, 250 గ్రాముల కొకైన్, 109 గ్రాముల హెరాయిన్, 250 గ్రాముల మెథాంఫెటమైన్‌ను సీజ్ చేసింది. ఢిల్లీలోని 59 మ్యూల్ ఖాతాలతోపాటు 16 డ్రగ్స్ కేంద్రాలను గుర్తించింది. ఇక నైజీరియాకు చెందిన 107 బ్యాంకు ఖాతాలు ఈగల్ టీమ్ స్తంభింప జేసింది. మల్నాడు

రెస్టారెంట్, మహీంద్రా యూనివర్సిటీ కేసులో నైజీరియన్ నిక్‌ను అరెస్ట్ చేసింది. దేశవ్యాప్తంగా ఈ ముఠాతో దాదాపు 2 వేలకు పైగా డ్రగ్స్ వినియోగదారులు,పెడ్లర్లు ఉన్నట్లు ఈగల్ టీం గుర్తించింది. ఢిల్లీ నుంచి డ్రగ్స్ పార్శిళ్లు.. బూట్లు, దుస్తులు, కాస్మోటిక్ వస్తువులు, చెప్పులు మధ్యలో డ్రగ్స్ పెట్టి కొరియర్ ద్వారా సప్లై చేసినట్లు పోలీసులు దర్యాప్తులో వెల్లడైంది. శ్రీ మారుతి కొరియర్స్, డీటీడీసీ, ప్రొఫెషనల్ కొరియర్స్, షిప్ రాకెట్, ఇండియా పోస్ట్, ఢిల్లీ వేరీ, బ్లూ డార్ట్, ట్రాక్ ఆన్ తదితర కొరియర్స్ నెట్‌వర్క్‌ను ఈ నైజీరియన్ ముఠా ఉపయోగించినట్లు ఈ కేసు విచారణలో బహిర్గతమైంది. రికొద్ది రోజుల్లో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో డ్రగ్స్ కంట్రోల్‌కు ఈగల్ టీమ్ భారీ ఆపరేషన్ చేపట్టింది.

# సిసిఐ పత్తి కొనుగోళ్లలో నిర్లక్ష్యం

## అధికారుల తీరుకు నిరసనగా రైతుల ఆందోళన

నంద్యాల: నంద్యాల జిల్లా కేంద్రంలోని మురారి కాటన్ మిల్లులో ఏర్పాటు చేసిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతుసంఘం నేతలు ఆరోపించారు. నాణ్యత ప్రమాణాల పేరుతో గత రెండు రోజుల నుండి పత్తి కొనుగోలు చేయకుండా రైతుల్ని ఇబ్బంది పెడుతున్నారు. దీంతో రైతులు ఆగ్రహించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిపిఎం పార్టీ నాయకులను కలిశారు. విషయం తెలుసుకున్న నాయకులు సీసీఐ కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి ఆందోళన చేపట్టారు. శుక్రవారం ఉదయం నుండి సీసీ ఐ అధికారులను బయటికి వెళ్ళనివ్వకుండా లోపలనే అడ్డగించి, ఎలాంటి షరతులు లేకుండా, కొనుగోలు కేంద్రానికి తెచ్చిన మొత్తం పత్తిని రైతుల నుండి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి, రమేష్ కు మార్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి .రామచంద్రుడు, జిల్లా కమిటీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు నరసింహ నాయక్, వి .బాల వెంకట్, పి.నరసింహ, కృష్ణ తదితరులు రైతులకు అండగా నిలబడి రైతులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా టి.రమేష్ కుమార్, టి. రామచంద్రుడులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పత్తి కొనుగోలు కోసం పెట్టిన షరతుల వల్ల రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతున్నదని, స్లాట్ బుకింగ్ పేరుతో పది రోజులు కాలయాపన జరిగిందని తీరా కొనుగోలు కేంద్రాలకు పత్తిని తెచ్చిన తర్వాత నాణ్యత పేరుతో అధికారులు వెహికల్స్ వెనక్కి తిప్పి పంపడం దుర్మార్గమైన చర్య అన్నారు. సిసిఐ అధికారులు మధ్య దళారులు ఇచ్చే కమిషన్లకు ఆశపడి

నాణ్యతగా ఉన్న పత్తిని కూడా బాగోలేదంటూ రిజెక్ట్ చేస్తుండడం దుర్మర్గమైనచర్యగా అభివర్ణించారు. సుదూర ప్రాంతాల నుంచి కొనుగోలు కేంద్రంకు వచ్చిన వెహికల్ బాడుగలు, భోజనం ఖర్చులు, లోడింగ్ అన్లోడింగ్ ఖర్చులు, వీటన్నిటితో పాటు స్లాబుల పేరుతో రేటులో మోసం ఫలితంగా రై తాంగం తీవ్రంగా నష్టాల పాలవుతున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం పత్తి కొనుగోలు నిబంధనలను సడలించాలని, సిసిఐ పెట్టే నిబంధనలన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కేంద్రంతో మాట్లాడి రద్దు చేయించాలని, రైతాంగం పండించిన మొత్తం పత్తిని మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లోని రైతు సేవ కేంద్రం ఉపయోగించుకొని స్లాట్ బుకింగ్ సమయంలోనే నాణ్యతను పరిశీలించి అక్కడే రైతులకు అర్థమయ్యేలా చెప్పి పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద కు పత్తి రైతులు తీసుకొని వెహికల్స్ వెళ్లాలా లేదా వంటి నిర్ణయాన్ని సిసిఐ అధికారులు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## శ్రీ సీతారామ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న డీసీసీబీ చైర్మన్ మంచూరు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని తెలుగు గంగ కాలనీలోని శ్రీ సీతా లక్ష్మణ హనుమత్సమేత శ్రీ అభయ రామస్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠా, ధ్వజ కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలో పాల్గొన్న కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆలయం వద్దకు చేరుకున్న కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ శ్రీ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారిని అర్చకులు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని ధ్వజస్తంభానికి మొక్కుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. ... అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమం లో పాల్గొన్న కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారు. ఈ కార్యక్రమములో బద్వేల్ నియోజకవర్గ %TDP% ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగినది.

## కూటమి ప్రభుత్వంలో రైతులకు మెరుగైన సంక్షేమ ఫలాలు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



కూటమి ప్రభుత్వంలో రైతులకు మెరుగైన సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు.శుక్రవారం రోజున తుగ్గలి మండల పరిధిలోని గల పెండేకల్ గ్రామంలో పత్తికొండ శాసనసభ్యులు కెఈ శ్యాం కుమార్ ఆదేశాల మేరకు మారెళ్ళ గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్నివ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మారెళ్ళ సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బర్మా వీరేష్,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆర్ తిరుపాల్ నాయుడు పాల్గొని రైతుల ఇంటింటికి తిరిగి ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి అన్నదాత సుఖీభవ,అదేవిధంగా పంటలు ఏ విధంగా పండించాలి పంటలు పండించడానికి ఖర్చు తగ్గించడానికి రైతాంగం ఎలాంటి ఇబ్బందులు పడకుండా రైతాంగం ఎలాంటి ఇబ్బందులు పడకుండా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి విధివిధానాలను పంటలు మార్పిడి గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో గోపాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి గోపాల్, తెలుగుదేశం పార్టీ నాయకులు మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ యడవల్లి తిమ్మప్ప, ఎంపీఈఓ మహేష్, మాజీ ఎంపీటీసీ కేశన్న,నాయుడు,గ్రామ నాయకులు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భారత గడ్డపై సిపిఐ పార్టీ కి వందేళ్లు

**డిసెంబర్ 26న సిపిఐ శత వార్షికోత్సవం జయప్రదం చేయండి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, :**




పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని భారత కమిటీ సిపిఐ కార్యాలయంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపి పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ 100 సంవత్సరాలు అలుపెరగని పోరాటాలు నిర్వహించిందని అన్నారు. ఈ సందర్భంగా డిసెంబర్ 26వ తేదీన శత వార్షికోత్సవాన్ని జయప్రదం చేయాలని కాసా రాంబాబు పిలుపునిచ్చారు. డిసెంబర్ 3 తేదీన ఏరియా కౌన్సిల్ సమావేశం, శాఖ సమావేశాలు పూర్తి చేయాలని, డిసెంబర్ 26 నాటికి పార్టీ సభ్యత్వం పూర్తిచేసి, శత వార్షికోత్సవం ఘనంగా నిర్వహించాలని ఆయన అన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో ఎన్నో పోరాటాలు చేసినటువంటి చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందని అన్నారు. అనేకమంది అమరులు ఎన్నో త్యాగాలు చేశారని పేదలకు నివేశ స్థలాలు మరియు బడుగు బలహీన వర్గాల కోసం బంజర భూమిని పంచిన ఘనమైన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందని అన్నారు. రానున్న కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపైన సిపిఐ సమర శీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ ఏరియా కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ రాజు, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిహెచ్ నాగేశ్వరావు, వైదన వెంకట్, కోయాసీను, ఎస్కే చిన్న సైదా, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## దుద్యాలలో రైతన్న మీకోసం కార్యక్రమం

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



కొత్తపల్లి: కొత్త కొత్తపల్లి మండలంలో ఈ రోజు దుద్యాల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి గారి ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు అప్రమత్తంగా ఉండాలి.దిత్వాహ్' తుఫాన్ ప్రభావంతో ఈ నెల 30, డిసెంబర్ 1 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో, రైతులు పంట నష్టాలను నివారించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారిని సూచించారు.వరి పోలం లో తీసుకోవలిసిన జాగ్రత్తలు:గింజ గట్టిపడే దశలో ఉన్న పంట అధిక వర్షాలకు గురి అయితే:
పొలంలో నీరు అంతర్గత కాలువల ద్వారా తొలగించాలి.నిలిచిన లేదా పడిపోయిన పంటలో కంకిలో మొలకలు కనపడితే, 5% ఉప్పు ద్రావణం (50 గ్రాములు స్ఫటిక ఉప్పు /లేటరు నీటికి) కలిపి పిచికారీ చేయాలి. ఇది మొలకలు మరియు రంగు మార్పును తగ్గిస్తుంది.కోత సమయంలో అకాల వర్షాలకు తీసుకోవలసిన జాగ్రత్తలు:గింజ తోడుకొని లేదా గట్టి పడే దశలో లేదా కోత దశలో అకాల వర్షాల వల్ల మొక్క పడిపోయి నెలకు ఒరిగి అవకాశం ఉన్నది. దీనితోపాటు పడిపోయిన చేనులు నుండి వచ్చే ధాన్యం మిల్లింగ్ సమయంలో విరిగిపోయి నూక ఎక్కువ వచ్చే అవకాశం ఉన్నది. కోత కోసిన పొలంలో ఉన్న పనలు వర్షానికి తడిచినట్లయితే నీరు పూర్తిగా బయటకు పోవటానికి కాలవలు ఏర్పాటు చేసుకోవాలి. గింజ మొలకెత్తకుండా ఉండటానికి 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పనలపై పడేవిధంగా పిచికారి చేయాలి.మొక్కజొన్న ధాన్యం ని సురక్షిత ప్రాంతాల్లో నిలువ ఉంచుకోవాలి అని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం,మండలం పరిషత్ అభివృద్ధి అధికారి మేరీ ,గ్రామ RSK సిబ్బంది ఉషా లక్ష్మి, పల్లవి,గ్రామ VRO, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి జరిమానా విధించిన కోర్టు



**తుగ్గలి:ఉదయం న్యూస్:**

పోలీసు అధికారుల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భాగంగా పట్టుబడిన 13 మంది వారికి పత్తికొండ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జరిమానా విధించినట్లు జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తెలియజేశారు.శుక్రవారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు పట్టుబడిన 13 మందికి ఒక్కొక్కరికి 10,000 చొప్పున 1,30,000 రూపాయల జరిమానా విధించినట్లు జొన్నగిరి ఎస్సై తెలియజేశారు.ట్రాఫిక్ నిబంధనను ఉల్లంఘించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చరించారు.ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి గమ్యస్థానాలకు సురక్షితంగా చేరాలని జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తెలియజేశారు.

## క్రీడా శాఖమంత్రి మరియు ఏపీ స్పోర్ట్స్ చైర్మన్ లను కలిసిన స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా, బృందం





**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మెల్యే బుడ్డా కృషితో త్వరలో ఆత్మకూర్ ఇండోర్ స్టేడియం కి 98 లక్షలు మంజూరునెరవేరనున్న ఆత్మకూర్ క్రీడాకారుల ఆశలుశ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ.బుడ్డా రాజశేఖరెడ్డి గారి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ %KVK% స్టేడియం లోని ఇండోర్ స్టేడియం పని నిమిత్తం ఈరోజు రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి శ్రీ.మండ్లపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని మరియు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ.అనిమిని.రవి నాయుడు గారిని ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పీల్ మున్నా బృందం కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ క్రీడలకు పుట్టినిల్లు ఆత్మకూర్ పట్టణం అని రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా ఆత్మకూర్ %KVK% స్టేడియం లో 8 రకాల క్రీడలు శ్రీశైలం ఎమ్మెల్యే.శ్రీ.బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారి సహకారంతో నిర్వహిస్తున్నామని క్రీడాకారులకు క్రీడా క్యాంపులతో పాటు వసతి కూడా ఏర్పాట్లు చేసి ఇండోర్ లో ఫ్లడ్ లైట్ లలో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఇండోర్ స్టేడియం కి త్వరగా పూర్తి చేస్తే ఆత్మకూర్ పట్టణంలో అన్ని క్రీడల్లో క్రీడాకారులు శిక్షణ తీసుకోవడానికి వస్తారని తద్వారా ప్రతి క్రీడల్లో సెలెక్షన్స్ లభించి ఉద్యోగ అవకాశాలు పొందుతారని తెలిపారుక్రీడాశాఖ మంత్రి మండ్లపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు మరియు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడు గారు మాట్లాడుతూ ఇదే విషయం పై శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారు దాదాపు 6 నెలల నుంచి అనుసరిస్తూ ప్రభుత్వం ద్వారా 98 లక్షలు మంజూరు చేయించారని జనవరి చివరి లోపల ఆత్మకూర్ ఇండోర్ స్టేడియం కి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు



రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండ్లపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు మరియు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని స్టేడియం లలో ప్రతి ఒక్కరు నంద్యాల జిల్లా ఆత్మకూర్ స్టేడియం ను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారు క్రీడాకారులకు అన్నివిధాలుగా సహకరిస్తున్నారని రాష్ట్రంలో ప్రతి ఒక్కరు క్రీడాకారులకు ఇలాగే సహకరించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో విజయవాడకి చెందినజనం లో మనం స్వచ్ఛంద సంస్థ చైర్మన్ పొదిగింటి.
నాగరాజు గారు మరియు
వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీ రైల్వే కృష్ణ గారు ,వాలీబాల్ శిక్షకులు రామ కృష్ణ రెడ్డి గారు, నాగేళ్ల రాజా గారు, ఉమా కాంత్ గారు,లెవెల్ -2 అంతర్జాతీయ శిక్షకులు నక్క.శ్రీనివాస్ యాదవ్ గారు పాల్గొన్నారు

## తెనాలి మధుర స్మృతులు ఎన్నటికీ మరువలేనివి

### భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**తెనాలి, ఉదయం న్యూస్, నవంబర్ 28 :**



గడచిన ఐదు దశాబ్దాల కాలంలో వేరువేరు సందర్భాల్లో ఆంధ్ర ప్యారిస్ గా కీర్తి పొందిన తెనాలిలో గడిపిన క్షణాలు, ఇక్కడ వ్యక్తులతో పెను వేసుకున్న సాన్నిహిత్యం జీవితంలో ఎన్నటికీ మరువలేనివని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. తెనాలి తో తనకు గల అనుబంధాన్ని ఒకసారి గుర్తు చేసుకున్నారు. పట్టణంలో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వెంకయ్య నాయుడు ముందుగా మాజీ మంత్రి ఎడ్లపాటి వెంకట్రావు ఇంటికి వచ్చిన సందర్భంగా సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. 1980 నుంచి తెనాలిలో ఆంధ్ర పత్రిక విలేకరిగా, పలు ప్రైవేటు విద్యాసంస్థల్లో తెలుగు పండిట్ గా తాను పనిచేసిన విషయాన్ని ఈ సందర్భంగా నిమ్మరాజు గుర్తు చేశారు. ఆ సమయంలో వెంకయ్య నాయుడు బిజెపి ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షునిగా అనేకమార్లు తెనాలిలో పర్యటించారని అన్నారు. 1977 పార్లమెంటు ఎన్నికల్లో జనతా పార్టీ ఒంగోలు అభ్యర్థిగా పోటీ చేసిన సమయంలో తొలిసారిగా తన స్వస్థలమైన అమ్మనబ్రోలు వచ్చినప్పుడు వెంకయ్య నాయుడు తొలిసారి తనకు పరిచయమైనారని
అప్పటినుంచి
నేటి వరకు ఎంతో స్నేహపూర్వకంగా ఆత్మీయంగా తమ పరిచయం కొనసాగుతోందని చలపతిరావు తెలిపారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడుని కలిసిన వారిలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ మంత్రులు నన్నపనేని రాజకుమారి, మండలి బుద్ధ ప్రసాద్, డాక్టర్ కామినేని శ్రీనివాస్, టొబాకో బోర్డు మాజీ చైర్మన్ ఎడ్లపాటి రఘునాథ బాబు దంపతులు, తదితరులున్నారు.

## మినిస్టర్ క్వార్టర్స్ లో బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం



**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా తెలంగాణ రైజింగ్ 2047 పాలసీ లో బాగంగా గ్లోబల్ సమ్మిట్ లో బీసీ సంక్షేమ శాఖ లో తీసుకోవాల్సిన అంశాలపై సమీక్షా సమావేశంలో చర్చ..
బీసీ సంక్షేమ శాఖ లో భవిష్యత్ ప్రగతి కి విద్య మార్గమని దానికి ప్రథమ ప్రాధాన్యత కల్పించేలా చర్యలు.తెలంగాణ జనాభాలో వెనుకబడిన తరగతులు 56% శాతం ఉన్న వ్యవసాయం, చేతివృత్తులు, నైపుణ్యాలు మరియు సాంప్రదాయ వృత్తులకు వెన్నెముకగా నిలుస్తున్నారు. వారి సామాజిక ఆర్థిక పురోగతి రాష్ట్ర వృద్ధికి కీలకమైనది.విజన్ 2047 లో బీసీలు విద్యాపరంగా బలంగా ఆర్థికంగా స్వతంత్రంగా సామాజికంగా సాధికారత సాధించి, ఆవిష్కరణ, నైపుణ్యాభివృద్ధి మరియు రాష్ట్ర వృద్ధికి చోదకంగా ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వాన్ని ఎదుర్కునేలా చర్యలు తీసుకోవాలి.
విద్య మరియు మానవ మూలధనం నిరంతరాయంగా నాణ్యమైన అభ్యాసం ద్వారా విద్యా ప్రమాణాలను బలోపేతం చేయడం మరియు మెరుగుపరచడం మరియు రెసిడెన్షియల్ సంస్థలు మరియు హాస్టళ్లను అత్యుత్తమ కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి.
ఉన్నత పాఠశాల నుండే ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత మరియు వ్యవస్థాపకతను పరిచయం చేయాలి.
గ్లోబల్ సమ్మిట్ లో చర్చించి రైజింగ్ తెలంగాణ విజన్ 2047 లో పలు కీలక అంశాలు చేర్చనున్నారు.
సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, గురుకుల సెక్రటరీ సైదులు, బీసీ సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ అలోక్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలపై స్పందించని అధికారులపై చర్యలు తప్పవు: డోన్ ఎమ్మెల్యే


**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



ప్రజల సమస్యలపై స్పందించని అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు బేతంచెర్ల పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం నందు ప్రజల నుండి వినతులు స్వీకరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బేతంచర్ల మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ వినతులను ఎమ్మెల్యేకు అందజేశారు. త్రాగునీరు, విద్యుత్, రోడ్లు వంటి సమస్యలపై ప్రజలు ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వినతులు ఇచ్చి పరిష్కారం కానీ సమస్యలపై ఆయన అధికారులను చరవాణి ద్వారా ఆరా తీశారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కారం చేసే దిశగా అధికారులు ఉండాలని ప్రజల సమస్యలు పట్టించుకోని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బేతంచర్ల మండలం తాసిల్దార్ నాగమణి, ఎంపీడీవో ఫజల్ రహిమాన్, నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్, వ్యవసాయ అధికారి, బేతంచర్ల మండల టిడిపి నాయకులు బుగ్గన ప్రసన్న లక్ష్మి, ఎల్లా నాగయ్య, టి.డి.పి కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్యాన్సర్ తో మృతి చెందిన జస్వ కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ నాయకులు

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



పట్టణంలోని దుర్గా పేట కాలనీకి చెందిన %B. S. F%. జవాన్ దుర్గాప్రసాద్ కుమారుడు జాశ్వ (18) గత 18 నెలలు క్రితం హైదరాబాద్ లో బసవతారకం క్యాన్సల్ ఆసుపత్రి లో బ్లడ్ క్యాన్సర్ తో చేరాడు. సొంత డబ్బులు కోటి రూపాయలు తీసుకొని కూడా బశవ తారకం డాక్టర్లు బ్రతికించలేకపోయారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు సీఎం నారా చంద్రబాబు నాయుడు సరైన పర్యవేక్షణ లేని కారణంగా బసవతారకం ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్ల మా అబ్బాయి చనిపోయాడని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. బసవతారకం ఆసుపత్రిలో జరిగిన వైద్యులు నిర్లక్ష్యాన్ని వివరిస్తూ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, మున్సిపల్ చైర్మన్ %జ౧% చలం రెడ్డి, మరియు వైసిపి నాయకులు బొద్దుల రమేష్, మాజీ %గ్రాజ% విజయరాజ్, నడ్డి శ్రీనివాసులు, సుందర రావు, గజ్జి మురళి, నత్తి అంజి, నత్తి జయరాజ్, మాధవ స్వామి, బోయపేట రంగనాయకులు, సురేంద్ర నాయుడు మృతి చెందిన జాశ్వ మృత దేహంపై పూలమాలలు వేసి నివాళు లర్పించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# సత్తెనపల్లి లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**సత్తెనపల్లి, ఉదయం న్యూస్, నవంబర్ 28 :**



సత్తెనపల్లి కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక( ప్రజా దర్బార్) కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు వినతి పత్రాలు అందించారు. ఎమ్మెల్యే కన్నా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ప్రజలకు ఎమ్మెల్యే కన్నా హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, ప్రజలు నా దృష్టికి కొన్ని సమస్యలు గృహ, పెన్షన్, వైద్యం, పలు సమస్యలు తీసుకొచ్చారు. సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశాను అని అన్నారు. అందరి సమస్యలు పరిష్కరిస్తామని, ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ హామీ ఇచ్చారు.

# టిడిపి ఆఫీస్ లో పూలే 135వ వర్ధంతి కార్యక్రమం

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, నవంబర్ 18 :**




గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పిడుగురాళ్ల పట్టణ తెలుదేశం పార్టీ కార్యాలయం నందు మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కూటమి నాయకలు మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక సంస్కరణలకు, విద్యారంగానికి ఎంతో కృషి చేసారని, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసారని, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కుల కోసం పోరాడరని, అయన భార్య సావిత్రిబాయి పులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకురాలు అని, బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో ప్రారంభించన మహోన్నత నాయకుడు అని మహాత్మ జ్యోతి రావు పూలే ని కొనియడారు,ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళా నాయకులు, మరియు కూటమి నాయకులు అందరు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందే: జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**కామారెడ్డి ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి పట్టణంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జాగృతి శ్రేణులతో కలిసి రైల్ రోకో నిర్వహించారు.

ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 17 శాతం రిజర్వేషన్లతోనే పంచాయతీ ఎన్నికలను నిర్వహించడం దారుణం అని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్, బీజేపీలు కుట్రలు చేస్తున్నాయని అన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే 1035వ వర్ధంతి

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



మహాత్మ జ్యోతిరావు పూలే 1035వ వర్ధంతి సందర్భంగా చాగలమరిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ పర్సన్ చల్లా నాగరాజు ఆధ్వర్యంలో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సల్లా నాగరాజు మాట్లాడుతూ అంటరాని తనం మరియు కుల వ్యవస్థ నిర్మూలన మరియు మహిళలు మరియు అణగారిన కుల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషి ఉన్నాయి. ఆయన మరియు ఆయన భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. పూలే 1848లో పూణేలోని తాత్యాసాహెబ్ భిడే నివాసం లేదా భిడేవాడలో బాలికల కోసం తన మొదటి పాఠశాలను ప్రారంభించారు. ఆయన తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు పొందేందుకు సత్యశోధక్ సమాజ్ (సత్య అన్వేషకుల సంఘం)ను స్థాపించారు. అన్ని మతాలు మరియు కులాల ప్రజలు ఈ సంఘంలో భాగం కావచ్చు, ఇది అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసింది.

# పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ నందు మహాత్మ జ్యోతిబాపూలే 135వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో మహనీయులు మహాత్మ జ్యోతిబాపూలే డా,బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసిన డా,మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు గారు పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లెల గ్రూపు అధినేత డా, కామళే గణేష్ గారు పూలే అంబేద్కర్ఎడ్యుకేషనల్ సొసైటీ రాష్ట్ర గౌరవ సలహాదారులు మానవ హక్కుల జిల్లా ఉపాధ్యక్షులు అధ్యక్షురాలు సింగనేటి ప్రతిభ భారతి గారు ప్రజా సంఘాల నాయకులు బీసీ బతకన్న గారు మాళేకర్ రామచంద్ర గారు గుడికల్ స్వామిదాస్ గారు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారువారు మాట్లాడుతూమహాత్మ జ్యోతిబాపూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు 1873 సెప్టెంబరు 24న పులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు కులాల ప్రజలు కూడా చేరవచ్చు లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో ఫులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు అతను అతని భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. అతను మహిళలకు తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు. ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారు విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే వారు తెలియజేశారుఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సింగనేటి నరసన్న %BC SC ST% మైనారిటీ విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షులు ఎం శేఖర్ %RPSF% ఆఫ్రిది గారు రాష్ట్ర కార్యదర్శి %RPSF% జిల్లా అధ్యక్షులు క్రిష్ణ గారు మల్లెల గ్రూపు సభ్యులు ముత్తు రవి పూలచింత ఈరేష్ పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు జే యువరాజ్ నందవరం మండల అధ్యక్షులు సాల్మన్ గారు తదితరులు పాల్గొన్నారు

# మదనపల్లె జిల్లా ఏర్పాటుపై అభ్యంతరాలు స్వీకరణ

**రాయచోటి, నవంబర్ 28:(ఉదయం ప్రతినిధి)**



అన్నమయ్య జిల్లా మదనపల్లె రెవెన్యూ డివిజన్లోని 11 మండలాలు, అన్నమయ్య జిల్లా రాయచోటి డివిజన్లోని పీలేరు, గుర్రంకొండ, కలకడ, కంభం వారి పల్లి, మండలాలు చిత్తూరు జిల్లా పలమనేరు రెవెన్యూ డివిజన్లోని చౌడేపల్లి, పుంగనూరు, సదుం, సోమల మండలాలను కలిపి నూతన మదనపల్లె జిల్లా ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నేపథ్యంలో ఆయా ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల నుండి ఈ ప్రతిపాదన పై అభ్యంతరాలు లేదా సూచనలను ఆహ్వానించడం అయినదని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా పలమనేరు డివిజన్లోని చౌడేపల్లి మరియు పుంగనూరు మండలాలను మదనపల్లి రెవెన్యూ డివిజన్లోకి చిత్తూరు జిల్లా పలమనేరు డివిజన్లోని సదుం మరియు సోమల మండలాలను నూతనంగా ఏర్పాటు అయ్యే పీలేరు డివిజన్లోకి అన్నమయ్య జిల్లా రాయచోటి రెవెన్యూ డివిజన్లోని పీలేరు, గుర్రంకొండ, కలకడ, కంభం వారి పల్లి మండలాలను నూతనంగా ఏర్పాటయ్యే పీలేరు డివిజన్లోకి, అన్నమయ్య జిల్లా మదనపల్లె డివిజన్లోని కలికిరి, వాల్మీకిపురం మండలాలను నూతనంగా ఏర్పాటు అయ్యే పీలేరు డివిజన్లోకి కలపడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నేపథ్యంలో ఈ మార్పుల వల్ల ప్రభావితమయ్యే ప్రజలు అభ్యంతరాలను తెలుపవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సదరు అభ్యంతరాలను... ప్రస్తుతం ఆ ప్రాంతం ఎవరి అధికార పరిధిలో ఉందో ఆ కలెక్టర్ కు ఈనెల 27 నుండి నుండి 30 రోజుల లోపు ఇంగ్లీషు లేదా తెలుగులో లిఖితపూర్వకంగా పంపగలరని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. కడప జిల్లా, కడప రెవెన్యూ డివిజన్ లో భాగంగా ఉన్న ఒంటిమిట్ట మరియు సిద్ధవటం మండలాలను. అన్నమయ్య జిల్లా, రాజంపేట డివిజన్ లోకి బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నేపథ్యంలో ఆయా మండలాలలో నివసిస్తూ ప్రభావితమయ్యే అవకాశం ఉన్న వారందరి ద్వారా ఈ ప్రతిపాదనపై అభ్యంతరాలు లేదా సూచనలను ఆహ్వానించడమైనదని పేర్కొన్నారు. సదరు అభ్యంతరాలనుప్రస్తుతం ఆ ప్రాంతం ఎవరి అధికార పరిధిలో ఉందో ఆ కలెక్టర్ కు ఈనెల 27 నుండి నుండి 30 రోజుల లోపు ఇంగ్లీషు లేదా తెలుగులో లిఖితపూర్వకంగా పంపగలరని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారుఅనంతరం సంక్షేమ హాస్టల్లో పనితీరుపై జిల్లా ఉన్నతాధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సంక్షేమ హాస్టల్లో మరియు పాఠశాలలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్... రైతుల నుండి ధాన్యం సేకరణ, ప్రజల నుంచి వివిధ అంశాలపై సేకరించిన ప్రజాభిప్రాయ సేకరణ, గ్రామ మరియు వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా సిటిజన్ సర్వే, సంక్షేమ హాస్టళ్లలో పారిశుధ్యం తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ. జిల్లాలలో గంజాయి ఉత్పత్తిదారులు మరియు సరఫరా చేసే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్న క్యాంటీన్లలో పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. జి ఎస్ డబ్ల్యూ ఎస్ సిబ్బంది ద్వారా ప్రజలందరికీ ఈ కేవైసీ సర్వే నిర్వహించాలని సూచించారు. పౌరసరఫరాల శాఖ ద్వారా బియ్యం సేకరణ త్వరగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులకు ఆయా శాఖల అంశాలకు సంబంధించి తగు సూచనలు జారీ చేశారు. సంక్షేమ హాస్టళ్లు మరియు పాఠశాలలలో కమ్యూనిటీ శానిటేషన్ సెంటర్ల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయండి!ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

**ఉదయం న్యూస్ సిబెళగల్,నవంబర్ 28.**



మండలంలోని గుండ్రేవుల గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా,ఈ కార్యక్రమానికి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కర్నూలు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్ సాలు రెడ్డి ( రెగ్యులర్) పాల్గొన్నారు. ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి గ్రామంలోని రైతులకు కూటమి ప్రభుత్వం అమలు సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా, పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు రెండు విడుదల కలిసి 14 వేల రూపాయలు జమ చేశారని, రైతన్న మీకోసం కార్యక్రమం రైతులకు మేలు చేసేందుకు కొన్ని విధివిధానాలతో కార్యాచరణ పథకాలను అమలు చేస్తున్నామని ఈ కార్యక్రమాలను ప్రతి రైతు సద్వినియోగపరచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నీటి భద్రత మరియు నీటి యొక్క ప్రాముఖ్యత గురించి, రైతులు సాగు చేస్తున్నటువంటి పంటలను ఎక్కువ డిమాండ్ పై ఆధారపడేటువంటి పంటలను పండించుకోవాలని సాగు చేసుకోవాలని, సాంకేతికతకు ఉపయోగించుకొని ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలలో కిసాన్ డ్రోన్ సేవలు మరియు వ్యవసాయ యాంత్రికరణ యంత్రాలను ఉపయోగించుకొని శాటిలైట్ టెక్నాలజీని ఉపయోగించుకొని పంటలు సాగు చేసుకోవాలన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి 30% వ్యవసాయ రంగం పైనే ఆధారపడిందని అందుకే రైతులు వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం నుంచి మద్దతు ధర ద్వారా పంట ఉత్పత్తులను కొనుగోలు చేయడము,ప్రభుత్వం రైతులకు అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ నిధులను రైతులకు నేరుగా జమ చేయడం వంటి కార్యక్రమాలు చేపడుతుందని కావున ఈ యొక్క సేవలను రైతులు వినియోగించుకోవాలని తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజలు ఎమ్మెల్యేను గ్రామ సమస్యలు రోడ్డు కిరువైపులా కాలువలో ఏర్పాటు చేయాలని, రస్తా విషయంలో చాకలి జయమ్మ ఎమ్మెల్యేను సంప్రదించగా సనుకులంగా స్పందించి ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల స్థాయి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో రానెమ్మ, మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్,పశు వైద్యాకారి రిచర్డ్, పంచాయతీ కార్యదర్శులు శ్యామలమ్మ భాస్కర్ నాయుడు, వీఆర్వో రామ్మోహన్ రెడ్డి,మండల కన్వీనర్ చంద్రశేఖర్,సింగిల్ విండో చైర్మన్ చిన్న తిమ్మప్ప, పోలకల్ అమర్నాథ్, గుండ్రేవుల గ్రామానికి సంబంధించిన రైతులు,నాయకులు గుండ్రేవుల బాబు, గోపాల్ రెడ్డి,గంగన్న, చాంద్ బాషా, గ్రామ వ్యవసాయ సహాయకులు సోమేశ్వరి సునీత, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



అలంపూర్ క్షేత్రంలో వెలసిన శ్రీ జోగులాంబా సమేత బాలబ్రహ్మేశ్వర స్వామి, అమ్మవార్ల ను భర్త డా.సురేష్ కుమార్, కుమారుడు కార్తికేయ తో కలిసి దర్శించుకుని, అర్చన, అభిషేక పూజాదికాలను నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి గారు

**ఉదయం న్యూస్ ప్రతినిది**

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలి.

**ఉదయం న్యూస్ ప్రతినిది**



**ప్రతి సంవత్సరం పూలే జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలిమహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా బీసీ సంఘాల డిమాండ్.**

**కర్నూలు, నవంబర్ 28:ఉదయం న్యూలు**

మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతిని పురస్కరించుకుని, కర్నూలు నగరంలోని పూలే సర్కిల్‌లో ఉన్న పూలే దంపతుల విగ్రహాలకు బీసీ సంఘాల నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆనంద్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "రాష్ట్రంలో బీసీ జనాభా శాతానికి అనుగుణంగా స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మహాత్మ జ్యోతిరావు పూలే యొక్క సేవలు దేశానికి మార్గదర్శకమని, ఆయన జయంతి మరియు వర్ధంతులను ప్రభుత్వమే అధికారిక కార్యక్రమాలుగా నిర్వహించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ధనుంజయ ఆచారి, బీసీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు అయ్యన్న యాదవ్, రాయలసీమ విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు, జనవాహిని పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, సీనియర్ బీసీ నాయకుడు శేఖర్, విద్యార్థి నాయకులు రాము, జయకృష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బీవీ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**



ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీశ్రీశ్రీ నీలకంటేశ్వర స్వామి జాతర సందర్భంగా మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి స్మారక అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు అట్టహాసంగా ప్రారంభించారు. ముందుగా మాజీ సీఎం, నటసర్వభోమా స్వర్గీయ ఎన్టీఆర్ మరియు మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ మేరకు క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ లు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారి భారీ గజమాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ గత 9 ఏళ్ల నుండి బీవీ మోహన్ రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మిగనూరు క్రీడాకారుల కోసం నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడాకారులు ప్రోత్సహించా లంటే ఒక టీడీపీ ప్రభుత్వంతో సాధ్యమవుతుంది అన్నారు. ప్రతి క్రీడాకారుడు ఓటమి గెలుపును సమానంగా స్వీకరించి ముందుకు పోవాలని సూచించారు. ఎమ్మిగనూరు క్రీడాకారుల పాటు అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ లో దాదాపు 130 జట్లు రావడం సంతోషకరమన్నారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని క్రీడాకారులను సూచించారు. అనంతరం క్రికెట్ ఆడి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లయ్య గారు, భాస్కర్ల చంద్ర శేఖర్ గారు టోర్నమెంట్ ఆర్గనైజర్లు, క్రీడాకారులు, టిడిపి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీకి విద్య అవసరం అన్న మహనీయుడు పూలే

**ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి అరేటి రామారావు**

**పొన్నూరు, ఉదయం న్యూస్, నవంబర్ 28 :**



సమాజంలోని కులపరమైన వివక్షను అన్యాయాలను రూపుమాపడానికి మహిళల హక్కులు పరిరక్షణకు తన జీవితాన్ని ధారపోసిన మహా మనిషి మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి రామారావు అన్నారు. పొన్నూరులో స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గేయ రచయిత దేవరకొండ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ఆరేటి మాట్లాడుతూ, స్త్రీని బానిసగా చూసేటువంటి రోజులలో స్త్రీకి విద్యా అవసరం లేదు వంటింటి పనులు చేస్తే చాలు అని స్త్రీని బానిసగా చూసిన రోజుల్లో స్త్రీకి విద్య అవసరమని ముందుగా తన భార్యకు విద్య నేర్పి ఒక ఉపాధ్యాయురాలుగా తయారుచేసి సావిత్రి పులి చేత భారత దేశంలోనే మొట్టమొదటి మహిళా పాఠశాల ఏర్పాటు చేసిన ఘనుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. సాహు మహారాజ్ కొలువులో బ్రాహ్మణులే కాక మిగతా కులాల వారు కూడా విద్య నేర్పితే మేధావులు చాలామంది ఉన్నారని రుజువు చేసిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటిగా మహాత్ముడు అని బిరుదు పొందిన తొలి వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు. జ్యోతిరావు పూలే సత్య శోదక సమాజ్ ఏర్పాటు చేసి ఎంతోమంది అనాథలను చేరదీసి భర్తలను కోల్పోయిన వితంతువులను చేరదీసి ఆదరించిన గొప్ప వ్యక్తిని అన్నారు. ఈ కార్యక్రమంలో నందకుమార్, బుజ్జి, చిన్న, కోటేశ్వరరావు, సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బద్వేలులో మహాత్మ జ్యోతిరావ్ పూలే 135 వ వర్ధంతి వేడుక:-

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




బద్వేలు పట్టణం లో గల మహాత్మ జ్యోతిరావ్ పూలే విగ్రహం వద్ద ఆయన 135 వ వర్ధంతి వేడుక కార్యక్రమం పూలే ఉత్సవ కమిటీ ఆధ్వర్యాన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ నిర్మాణ కమిటి ఛైర్మెన్ బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలో జన్మించి నవంబర్ 28,1890 లో మరణించారు. విద్యకు దూరంగా వున్న ఆనాటి ప్రజలందరూ విద్యావంతులు కావాలని, ముఖ్యంగా మహిళలు విద్యావంతులు అయితే కుటుంబము దేశమూ అభివృద్ధి చెందుతుందని తన భార్య సావిత్రి బాయి పూలేకు విద్యనేర్పి పూణేలో 1848 లో భారతదేశం లోనే ప్రప్రధమ బాలికల పాఠశాలను ఏర్పాటుచేసిన గొప్ప సంఘసంస్కర్త, ప్రజల చేత మహాత్మ అని బిరుదు పొంది రైతుల, కార్మికుల, పేద, బడుగు బలహీన వర్గాల అసమానతలను నిర్మూలనకు అహర్నిశలు కృషిచేసిన సంఘసంస్కర్త అని ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో గల అన్ని నియోజక వర్గాల్లో పూలే బి.సి భవనాలను నిర్మించి బి.సి ల ఐక్యతకు, చైతన్యానికి, అభివృద్ధికీ కృషిచేయాలన్నారు. అనంతరం ఎఆరయస్ రతన్ టాటా ఫౌండేషన్ పేద తండ్రి లేని ముస్లిం విద్యార్థినికి గురుమూర్తి, గోపాలస్వామి, సతీష్ రెడ్డి ఆర్థిక సహాయము, పెన్నులు పుస్తకాలు మరియు దివ్యాంగుల అధ్యక్షులు ఇండ్ల ఓబులేశుకు డిశంబర్ లో జరుగు ప్రపంచ దివ్యాంగుల కార్యక్లమానికి ఆర్థిక సహాయము చేయడమైనది. చివరగా పర్యావరణ పరిరక్షకులు, సామాజిక సేవకులు, సీనియర్ బి.జె.పి నాయకులు పెద్దిరెడ్డి సతీష్ రెడ్డికి దుశ్శాలువా, రతన్ టాటా జ్ఞాపిక తో ఘనసన్మానం చేయడమైనది. ఈ కార్యక్రమంలో పూలే ఉత్సవ కమిటీ ఛేర్మెన్ యర్రగొల్ల గోపాలస్వామి, విగ్రహ నిర్మాణ కమిటి వైస్ ఛైర్మెన్ వజ్రాల వెంకటస్వామి, పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి, ఆవాజ్ అధ్యక్ష కార్యదర్శులు యస్.ఎ సత్తార్, అన్వర్ బాష, ఛాన్ భాష, పట్టణ అభివృద్ధి సొసైటి ఉపాధ్యక్షులు కె.వి సుబ్బారావు, గనుమంతు రాజేష్, శ్రీనివాసులు రెడ్డి, మరాఠా జాతీయ అధ్యక్షులు బి.యం.కె సాగర్, యస్.సి యస్.సి, యస్.టి మానిటరింగ్ కమిటి సభ్యులు నారాయణ, దళిత సంఘాల నాయకులు ఒ.యస్.వి ప్రసాద్, రామసుబ్బయ్య, పిచ్చయ్య, కేశవయ్య, వెంకటరమణ, బి.సి సెల్ జిల్లా అధ్యక్షులు శివరాం, సుభాన్ బీ, దివ్యాంగుల అధ్యక్షులు ఓబులేశు తదితర ప్రజాసంఘాల నాయకులు హాజరయ్యారు.

# తోపుడుబండ్ల వ్యాపారస్తులు ట్రాఫిక్ నిబంధనలు



**రోడ్డు నిబంధనలు పాటించి వ్యాపారాలు చేసుకోవాలి:**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

సిపి ఆదేశానుసారం సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని సుభాష్ రోడ్ ఏరియా నందు తోపుడుబండ్ల యజమానులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా వ్యాపారం చేసుకునడానికి అనువైన ప్రదేశాలు చూపించడం జరిగినది. ఇట్టి వ్యాపారులు చూపించిన ప్రదేశాలలో ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా మాత్రమే వ్యాపారం చేసుకొనగలరు. అలా కాకుండా ఇతర ప్రాంతాలలో వారు వ్యాపారం చేయుచు, ట్రాఫిక్ ఇబ్బందులు కలిగించిన యెడల అట్టి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది తెలియజేయడం జరిగింది.

# సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు-2025 ప్రక్రియలో భాగంగా

## జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి పర్యటనలు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ములుగు మండలం వంటిమామిడి శివారులోని రాజీవ్ రహదారిపై ఏర్పాటు చేసిన ఎస్ఎస్ టి శిబిరాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రిజిస్టర్ వెరిఫై చేశారు. ఇప్పటివరకు 96 వాహనాల తనికి చేసినట్లు సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు. తనికి రిజిస్టర్ లో సంతకం చేశారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం 24/7 ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చెయ్యాలని మొత్తం ప్రక్రియ వీడియో లో తియ్యాలని ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అత్యంత పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలని శిబిర అధికారులను ఆదేశించారు. శిబిరం వలన ట్రాఫిక్ జామ్ వలన ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ములుగు మండలం చిన్న తిమ్మాపూర్ గ్రామపంచాయతిలో నామినేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చిన్న తిమ్మాపూర్ క్లస్టర్ లో తునికిబొల్లారం, చిన్న తిమ్మాపూర్, జప్తి సింగయపల్లి గ్రామాల నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఏం పి డి ఓ కలెక్టర్ కి తెలిపారు.
హెల్ప్ డెస్క్ ను పరిశీలిస్తూ అభ్యర్థులకు ఆయా ఫామ్ లలో వివరాలు రాయడానికి ప్రతిదీ క్లుప్తంగా తెలపాలి. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం నామిని అభ్యర్థి వివరాలు క్లుప్తంగా తనికి చేశాకే నామినేషన్ పత్రాలను స్వీకరించాలని స్టేజ్ 1, 2 అర్ఓ లకు తెలిపారు. నిన్నటి రోజు నామినేషన్ వివరాలు పరిశీలించారు. ప్రతి రోజు టి పోల్ లో వివరాలు అప్డేట్ చెయ్యాలి. క్లస్టర్ చుట్టూ 100మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తూ నామిని అభ్యర్థితో ఇద్దరినీ మాత్రమే లోపలికి పంపాలని, పగడ్బందిగా బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

# సర్పంచ్ పదవి కొనుగోలుపై ఈసీ ఆగ్రహం: కఠిన చర్యలకు ఉపక్రమిస్తామని వార్నింగ్.!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల వేళ ఏకగ్రీవాల కోసం గ్రామాల్లో వేలంపాటలు నిర్వహిస్తుండటంపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎస్ఈసి, తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సర్పంచ్ పదవిని అంగట్లో సరుకుగా మార్చి, డబ్బులు కుమ్మరించి కొనుగోలు చేయడం సరికాదని ఎస్ఈసీ స్పష్టం చేసింది. ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం: ఇప్పటికే కొన్ని గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమైనట్లు ప్రకటించడంపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ అభ్యంతరం తెలిపింది. ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు ద్వారా ఎన్నుకోవాల్సిన పదవిని వేలంపాటల ద్వారా కొనుగోలు చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రజాస్వామ్య పద్ధతికి పూర్తిగా విరుద్ధమని హితవు పలికింది.
ఎస్ఈసీ హెచ్చరిక: ఇలాంటి అప్రజాస్వామిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఈసీ తీవ్రంగా హెచ్చరించింది. ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో, ప్రజాస్వామ్య పద్ధతిలో జరగాలని కమిషన్ ఉద్ఘాటించింది.

# శ్రీరామసీతా, లక్ష్మణ, ఆంజనేయ విగ్రహ ప్రతిష్టలో వైకాపా నాయకులు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు టౌన్ తెలుగు గంగ కాలనీలో నిర్వహించబడుతున్న శ్రీ సీతా, లక్ష్మణ, హనుమత్సమేత శ్రీరామ చంద్రస్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్టా మరియు కుంభాభిషేక మహోత్సవం ఎంతో భక్తి శ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఈ మహోత్సవానికి వైసీపీ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెద్దపోలి రెడ్డి పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ బ్రహ్మానంద రెడ్డి , అంకిరెడ్డి, కాలనీవాసుల ఆహ్వానం మేరకు ఎంపీ అవినాష్ రెడ్డి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్లు సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి ప్రత్యేక అతిథులుగా విచ్చేశారు. వేదపండితుల పవిత్ర మంత్రోచ్చరణల మధ్య పూర్ణకుంభ స్వాగతం అందుకుని దేవాలయ ప్రాంగణంలోకి ప్రవేశించిన నాయకులు, శ్రీరామ సంప్రదాయం ప్రకారం నిర్వహించిన ప్రతిష్టా హోమం, అభిషేకం వంటి పూజా కార్యక్రమాలలో భక్తి భావంతో పాల్గొన్నారు. అనంతరం పండితుల ఆశీర్వచనాలు స్వీకరించి, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి కార్యక్రమాన్ని మరింత పుణ్యమయంగా మార్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పలు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అధ్వాన స్థితిలో ......హెుళగుంద-ధణాపురం రోడ్డు..!

**రోడ్డు పనులు ప్రారంభించాలని ఎన్ని వినంతు చేసిన ఫలితం శూన్యం.**

**రోడ్డు వైపు కన్నెత్తి చూడని అధికారులు.హెుళగుంద,**

**ఉదయం న్యూస్:**





ప్రభుత్వాలు మారినా ధణాపురం – హెూళగుంద రహదారి రూపురేఖలు మాత్రం మారడం లేదు. ముఖ్యంగా అధికారులు రహదారి సమస్య శుక్రవారం పై పట్టించుకోకపోవడంతో రోడ్డు దుస్థితి అధ్వానంగా మారింది. మరియు నిత్యం రద్దీగా ఆటోలు, ద్విచక్ర వాహనాలు తిరిగే రహదారి గుంతలమాయమై నరకాన్ని తలపిస్తుంది. వివరాలోకెళ్తే హెూళగుంద నుంచి హెబ్బటం, నాగనాథన హళ్ళి, ధణాపురం వెళ్లే రహదారి తీవ్ర అధ్వాన్నంగా తయారైంది. ఈ రోడ్డు నిర్మాణం పనులు చాలా కాలం నుంచి ప్రారంభించకపోవడంతో రహదారి గుంతలమాయంగా మారి ప్రయాణం నరకయాతనగా మారిందని ప్రయాణికులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రోడ్డు సమస్య పై పలుమార్లు అధికారులకు విన్నవించినా...మరియు పలుమార్లు గ్రామ స్థాయి సమావేశాలు బైకాట్ చేసిన.....ఫలితం లేకపోయింది. దింతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే ఈ రహదారిలో ప్రయాణికులు ప్రమాదాలకు గురైన సందర్భలతో పాటు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు సైతం ఎన్నో ఉన్నాయని ప్రయాణికులు ,వాహన దారులు తెలిపారు. అంతేకాకుండా ఎల్లార్తి నైట్ హాల్ట్ బస్సు ఒక రోజు వస్తె ఒకరోజు గ్రామానికి రావడం లేదని దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు 25 కి.మీ పైగానే అద్వాన్నంగా ఉన్న రోడ్డు నిర్మాణం చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ నేడు జరిగే దిశా దివాన్ కార్యక్రమం జయప్రదం చేయండి. వనపర్తి పట్టణ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



ఈ నెల 29తారీకున జరగనున్న దీక్ష దివాస్ కార్యక్రమం వనపర్తి జిల్లా కేంద్రంలో రాజీవ్ చౌక్ లో SBH ATM దగ్గర మధ్యాహ్నం 3:30 గంటలకు జరగబోయే దీక్ష దివాస్ కార్యక్రమానికి వనపర్తి టౌన్ లోని ప్రతి వార్డ్ నుండి కార్యకర్తలు నాయకులు మాజి ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున రావాలని కోరుతూ పట్టణం లోని అన్ని వార్డులు తిరుగుతూ గాంధీనగర్ లోని 18,19,20,5,వార్డు ల నందు కార్యకర్తలు, నాయకులను సమయుక్తం చేస్తూ స్వచ్ఛందంగా రావాలని పిలవడం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి గారు,
తెలంగాణ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారూ పాల్గొనుచున్నారు, కావున వనపర్తి పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరూ దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనదిఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, టిఆర్ఎస్ పార్టీ మాజీ మున్సిపల్, కోఆప్షన్ సభ్యులు గులం ఖాదర్ ఖాన్, సుగురు మురళి సాగర్, సోషల్ మీడియా కన్వీనర్ మాధరాపల్లి సునీల్ వాల్మీకి, పేటతిరుపతయ్య గొర్ల బాలయ్య, ఉందేకోటి బాలరాజు సూగురు మౌలాలి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎద్దులదొడ్డి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం


**కార్యక్రమంలో పాల్గొన్న మారెళ్ళ సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,ఏవో సురేష్ బాబు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల ఎద్దులదొడ్డి గ్రామం నందు వ్యవసాయ శాఖ అధికారులు రైతన్న మీకోసం కార్యక్రమాన్ని శుక్రవారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగామారెళ్ళ సొసైటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ప్రారంభించింది అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పంట సాగులో తీసుకోవలసిన సూచనలను, సలహాలను అధికారులు రైతులకు తెలియజేశారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని వారు తెలియజేశారు. రైతును ఆర్థికంగా నిలబెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో తిమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి గీత, వెల్ఫేర్ అసిస్టెంట్ పులి శేఖర్, ఏఈఓ లక్ష్మీ నారాయణ, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అటుకులని అలా తింటూ.. ఇలా బరువు తగ్గండి..



అటుకులు.. చాలా మంది ఈజీగా చేసే స్నాక్స్‌లో అటుకులు కూడా ఒకటి. వీటితో పోహా, పాలల్లో కలిపి తినడం, దోశ, ఇడ్లీ పిండిల్లో కూడా వాడతారు. వీటిని తీసుకోవడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. ఇవన్నీ మనకు తెలియకుండానే వీటిని ఇన్నిరోజులుగా తింటున్నాం. పూర్తి వివరాలు తెలుసుకోండి. ఫైబర్ కంటెంట్, ఐరన్ కంటెంట్, పొటాషియం వంటి వివిధ రకాల పోషకాలు శరీరానికి శక్తిని. కొలెస్ట్రాల్ కంట్రోల్ చేయడానికి హెల్ప్ చేస్తాయి.


ఇది ఇన్సులిన్ మోతాదు మెరుగైన వినియోగాన్ని కూడా నిర్ధారిస్తుంది. అందువల్ల, ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆహారాన్ని అనుసరించాలనుకునేవారికి అటుకులు బెస్ట్ ఆప్షన్.

కార్బోహైడ్రేట్స్ మన బాడీకి లభించే అత్యుత్తమ పోషకాల్లో ఒకటి. ఇది మన శరీర శక్తి స్థాయిలను పెంచుతుంది. మన శరీరాన్ని సైడ్ ఎఫెక్ట్స్‌కి దూరం చేస్తుంది. అటుకుల్లో ఎక్కువగా కార్బోహైడ్రేట్ కంటెంట్ ఉంటుంది. ఇది బాడీ వెయిట్‌ని బ్యాలెన్స్ చేస్తుంది. ఇది బరువు నియంత్రణలో అలాగే ఆక్సీకరణ ఒత్తిడిని బ్యాలెన్స్ చేయడంలో హెల్ప్ చేస్తాయి. ప్రాసెస్డ్ కార్బోహైడ్రేట్స్‌కి వ్యతిరేకంగా పనిచేస్తాయి. మంచి కార్బోహైడ్రేట్స్ తీసుకోవడం వల్ల మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.




ఉదయాన్నే అటుకులతో తయారైన పోహా, దద్ధోజనం వంటి ఫుడ్స్ తీసుకోవడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది. దీని వల్ల బరువు కూడా కంట్రోల్ అవుతుంది.

అటుకులు తినడం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా ఉంటుంది. ఈ అటుకులతో పండ్లు, కూరగాయలు, పెరుగు వంటివి కలిపి కూడా తీసుకోవచ్చు. అదే విధంగా , ఆరోగ్య నిపుణురాలు రిచా గంగాని ప్రకారం ఈ అటుకులు ఆరోగ్యానికి చాలా మంచిది. పోహా తిన్నప్పుడు త్వరగా జీర్ణమవ్వదు. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంటుంది. అదే విధంగా, దీనిని పోహాలా చేసుకుని తినొచ్చు. అందులో ఎక్కువగా కూరగాయలు, పల్లీలు, బఠానీలు వేయాలి. అప్పుడు ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇక వీటితో పాటు పాలు, పెరుగు కలిపొచ్చు. వీటితో పాటు పండ్లు కలిపి తినొచ్చు. కాబట్టి తక్కువగా ఉంటుంది. దీని వల్ల బరువు తగ్గుతారు. అదే విధంగా తక్కువ పరిమాణంలోనే తీసుకోవడం మంచిది. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.



# ఈ 5 ఆహారాలు న్యాచురల్ స్కిన్‌కేర్‌గా పని చేస్తాయ్..!



సన్‌స్క్రీన్.. స్కిన్‌కేర్ కచ్చితంగా ఉండాల్సింది. వేసవికాలం, వర్షాకాలం.. ఏ సీజన్ అయినా సన్‌స్క్రీన్ కచ్చితంగా అప్లై చేసుకోవాలి. ముఖానికి ట్యాన్ పట్టకూడదన్నా, ఎండ ప్రభావానికి చర్మం పాడవకూడదన్నా... సన్‌స్క్రీన్‌లోషన్ రాసుకోవడం తప్పనిసరి. మనం సన్‌స్క్రీన్‌కు చాలా ఖర్చు చేస్తూ ఉంటాం. అయితే, మనం తీసుకునే ఆహారం కూడా సన్‌స్క్రీన్‌లా రక్షిస్తుందని నిపుణులు చెబుతున్నారు. కొన్ని ఆహారం పదార్థాలు.. విపరీతమైన వేడిని నివారించడంలో, మన చర్మాన్ని లోపల నుంచి రక్షించడానికి సహాయపడతాయి. మన చర్మాన్ని సూర్యరశ్మి నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి డైట్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.?

మన ఆహారం సూర్యకిరణాలను నిరోధించడంలో ఎలా సహాయపడుతుంది?

మన ఆహారం సూర్యకిరణాలను నిరోధించడంలో ఎలా సహాయపడుతుంది?

మనం తీసుకునే ఆహారం.. చర్మ సంరక్షణకు కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అధిక నీటి కంటెంట్ ఉన్న ఆహారం మన డైట్‌లో చేర్చుకుంటే.. శరీరంలోని సోడియం, పొటాషియం, మాంగనీస్ కోల్పోయిన ద్రవం, పోషకాలను తిరిగి నింపడానికి తోడ్పడుతుంది. అధిక వాటర్ కంటెంట్ ఉన్న ఆహారాలు.. మన శరీరాన్ని హైడ్రేటింగ్‌గా ఉంచడానికి సహాయపడతాయి. సూర్యుని రేడియేషన్ నుంచి చర్మాన్ని రక్షించడానికి తోడ్పడతాయి, చర్మం టాన్ అవ్వకుండా కాపాడుతుంది, ఇది చర్మశుద్ధి, ఇతర అనారోగ్యాలను నివారిస్తుంది.









నిమ్మరసంలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి యూవీ కిరణాలను నుంచి చర్మాన్ని రక్షించడానికి తోడ్పడతాయి. నిమ్మరసంలోని విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఫ్రీరాడికల్స్ కారణంగా.. చర్మ కణాలు దెబ్బతినకుండా రక్షిస్తుంది.

గ్రీన్ టీలో మెండుగా ఉండే రెసిపెరిట్రాల్ పదార్థం శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతుంది. రక్తం గడ్డకట్టకుండా చూస్తుంది. దీంట్లోని యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్స్, అమైనో యాసిడ్స్ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. దీనిలోని యాంటీఆక్సిడెంట్లు హానికారక బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడతాయి. శరీరంలోని మలినాలను బయటకు పంపిస్తుంది. అలర్జీలతో పోరాడుతుంది. గ్రీన్ టీలోని యాంటీఆక్సిడెంట్లు.. సూర్యరశ్మి నుంచి చర్మాన్ని రక్షిస్తాయి.

మజ్జిగలో పోషకాలు అధికంగా ఉంటాయి. మజ్జిగలో సోడియం, క్యాల్షియం మూలకాలు మెండుగా ఉంటాయి. వీటితోపాటు ప్రొటీన్లు, మినరల్స్ కూడా. ఇవి శరీరానికి కావాల్సిన శక్తిని, పోషకాలను అందిస్తాయి. మజ్జిగ శరీరంలో పేరుకుపోయిన మలినాలను బయటకు పంపించేస్తుంది. అలాగే జీవక్రియ రేటును పెంచి బరువు నియంత్రణకు తోడ్పడుతుంది. దీనిలోని పోషకాలు సూర్యకిరణాల నుంచి చర్మాన్ని రక్షిస్తుంది. ఇది ముడతలు, ఫైన్ లైన్లను నివారిస్తుంది.

టమాటాలోని లైకోపీన్, రేడియేషన్‌లను గ్రహిస్తుంది. సన్‌బర్న్ ప్రమాదాలను నివారిస్తుంది. టమాటాలోని యాంటీఆక్సి డెంట్లు.. సూర్యకిరణాల నుంచి చర్మాన్ని రక్షిస్తాయి.

కొబ్బరి నీళ్లను సహజమైన మాయిశ్చరైజర్ అని పిలుస్తుంటారు, ఇది చర్మానికి పోషణ అందిస్తుంది. కొబ్బరి నీళ్లు రోజూ తాగితే చర్మం మృదువుగా, తేమగా ఉంచుతాయి. కొబ్బరి నీళ్లలోని పోషకాలు.. చర్మంలోని మలినాలను తొలగించి స్కిన్ టోన్‌ని మెరుగుపరుస్తుంది, సూర్యరశ్మి నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

# ఫ్యాషన్‌గా కనిపించాలనుకుంటే...





ఫ్యాషన్ ప్రపంచంలో ఆడవారికి ప్రత్యేక స్థానం ఉంటుంది. వారి వయసు పెరిగినా కూడా చూడడానికి ఫ్యాషన్‌గా కనిపించాలని వారు ఎంచుకునే ప్రతి వస్తువును అందంగా యూనిక్‌గా ఉండాలని చూసుకుంటుంది.


మరీ ముఖ్యంగా యాక్సెసరీస్, బట్టల ఎంపిక విషయంలో కొన్ని టిప్స్ ఫాలో అవుతారు. ఇందులో మహిళలు ధరించే నగలు, హెయిర్ స్టైల్స్, హ్యాండ్ బ్యాగ్స్, బట్టలు, వాచెస్, హై హీల్స్ ఇలా ఎన్నో.. ఎన్నెన్నో ఉంటాయి. అయితే.. ఇలాంటి వాటిలో మరికొన్ని వస్తువులు కూడా మీరు ఫ్యాషన్‌గా కనిపించేందుకు హెల్ప్ చేస్తాయి. అవేంటో చూద్దాం.

గతంలో ఒడ్డాణాలు ఉండేవి. అవే కాస్త మోడ్రన్‌గా మారి స్లిమ్ బెల్ట్, హిప్ బెల్ట్‌గా వచ్చాయి. దీని వల్ల బాడీషేప్ చక్కగా కనిపిస్తుంది. అటూ సాంప్రదాయమైన డ్రెస్సెస్, ఇటు మోడ్రన్ డ్రెస్సెస్.. ఇలా ఎలాంటి డ్రెస్సెస్‌పైనా కూడా సెట్ అయిపోతాయి. ఇవి బ్లేజర్స్‌పై కూడా బాగుంటాయి. ప్రజెంట్ మార్కెట్లో చాలా మోడల్స్, మెటల్స్ ఇలా ఎలా అయినా దొరుకతాయి. అయితే బ్లేజర్స్‌పై వాడాలంటే బ్లాక్, హాఫ్ వైట్‌లోవి ఎంచుకోవచ్చు.

చీరలు కట్టుకున్నప్పుడు ఇలా రెడీ అయితే లుక్ అదిరిపోద్ది.. సన్ గ్లాసెస్ అటూ ఫ్యాషన్‌గా కనిపిస్తూనే ఇటు కళ్ళని కూడా కాపాడుతుంది. ఇది చాలా మంది కేవలం బీచెస్‌కి వెళ్ళినప్పుడు మాత్రమే పెట్టుకుంటారు. కానీ, అలా కాదు ఎండలో బయటికి వెళ్ళినప్పుడు ఎప్పుడైనా వేసుకోవచ్చు. అయితే, అందుకోసం మీరు చక్కగా మీకు సూట్ అయ్యే సన్ గ్లాసెస్‌ని ఎంచుకోవచ్చు. వాచెస్ కూడా మీ ఫ్యాషన్ ట్రెండ్‌ని పెంచుతాయి. మనలో చాలా మంది డ్రెస్సెస్‌కి సూట్ అయ్యే వాచెస్‌ని పెట్టుకుంటారు. దీని వల్ల మరింత ఫ్యాషన్‌గా కనిపిస్తారు. అందుకోసం మీరు మంచి అందమైన, బ్రాండెడ్ వాచెస్ ఎంచుకోవచ్చు. ఈ మధ్యకాలంలో చాలా మంది స్మార్ట్ వాచెస్ వాడుతున్నారు. అలా అయినా వాడొచ్చు. లేదా బ్రాస్‌లెట్స్‌ని కూడా ట్రై చేయొచ్చు అదే విధంగా నెక్‌పీస్, బ్యాంగిల్స్, చెవిపోగులు కూడా మనల్ని ఫ్యాషన్ ఐకానిక్‌గా కనిపిస్తాయి. చెవులు, చేతులు, మెడపై ఇలా వీటిని కూడా స్టేట్‌మెంట్ పీసెస్ ఎంచుకోండి. ముక్కెర పెట్టుకోవాలనుకుంటున్నారా.. ఇలాంటివి బావుంటాయ్.. హ్యాండ్ బ్యాగ్స్.. హ్యాండ్ బ్యాగ్స్ అనేవి కూడా మీ ఫ్యాషన్‌ని ఎలివేట్ చేస్తాయి. కాబట్టి, మంచి హ్యాండ్ బ్యాగ్ ట్రై చేయండి. ఇందులో బ్రాండ్‌వి అయితే బావుంటాయి. అందుకోసం డబ్బు ఎక్కువగా ఖర్చు చేయాల్సిన అవసరం లేదండి.. మన బడ్జెట్‌ని కూడా ఎంచుకోవచ్చు. అదే విధంగా, ఒకటే బ్యాగ్ కాకుండా ఓ రెండు మూడు కొని పెట్టుకోండి. అవి అకేషన్‌ని బట్టి స్టైల్ చేయొచ్చు. ఇందులో మీ బ్యూటీ ప్రోడక్ట్స్‌ని కూడా ఈ బ్యాగులోనే పెట్టుకు నేలా ప్లాన్ చేయండి. అందుకోసం ముందుగానే అన్ని ఆలోచించి వాటిని కొనడం మంచిది.

# పిల్లలకి మసాజ్ చేసే ఆయిల్‌ని ఇంట్లోనే తయారుచేయండిలా






సాధారణంగా పిల్లలకి స్నానం చేయించే ముందు నూనెతో మసాజ్ చేస్తారు. దీని గురించి బయట నుంచి కొనుక్కొని మసాజ్ చేస్తారు. అలా బయట నుంచి తీసుకొచ్చింది కాకుండా ఇంట్లోనే పిల్లల జుట్టు, స్కిన్ పెద్దలతో పోలిస్తే డిఫరెంట్‌గా ఉంటాయి. వారు వాడే ప్రోడక్ట్స్‌లో ఏదైనా కెమికల్స్ ఉంటే అది స్కిన్, హెయిర్‌పై నెగెటీవ్ ఎఫెక్ట్స్‌ని చూపిస్తాయి. పిల్లలకి బాత్ ఆయిల్స్ ప్రోడక్ట్స్ తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. నేడు మార్కెట్లో చాలా ప్రోడక్ట్స్ అందుబాటులో ఉంటున్నాయి. అవన్నీ కూడా ఎంత వరకూ సురక్షితమో తెలుసుకోవాలి. అందుకే, ఎలాంటి కెమికల్స్ లేకుండా ఇంట్లోనే తయారు చేయాలి.

బేబి హెయిర్ ఆయిల్‌ని తయారు చేసేందుకు ముందుగా ఆముదం తీసుకోండి. అదే విధంగా, స్వచ్ఛమైన ఆలివ్ ఆయిల్ ఓ కప్పు తీసుకోండి. అందులో మీకు కావాలంటే ఓ చుక్క లావెండర్ ఆయిల్ కలపండి. వీటన్నింటిని బాగా కలపండి. ఇలా తయారైన ఆయిల్‌ని బేబి స్కిన్, హెయిర్‌కి కూడా అప్లై చేయొచ్చు. ఇవి గుర్తుపెట్టుకోండి.. ఈ నూనెని తయారు చేయడానికి మీరు కొబ్బరి నూనెతో పాటు ఆలివ్ ఆయిల్‌ని వాడినప్పుడు అవి స్వచ్ఛమైనవే తీసుకోవాలి. ఇందుకోసం కొబ్బరినూనెని ఇంట్లోనే తయారు చేయొచ్చు. ఇవి స్వచ్ఛంగా లేకపోతే చాలా చర్మ సమస్యలు వస్తాయి.

డబుల్ బాయిల్.. బేబి ఆయిల్ అప్లై చేసేటప్పుడు డబుల్ బాయిల్డ్ మెథడ్‌లో ఆయిల్‌ని వేడి చేయండి. చాలా మంది ఓ గిన్నెలో నేరుగా వేడి చేస్తారు. కానీ, అస్సలు అలా చేయొద్దు. డబుల్ బాయిల్ మెథడ్‌లో నూనె వేసి వేడి చేసి దాంతో మసాజ్ చేయండి. ఇలా తయారుచేసిన నూనెని ఓ గాజు సీసాలో ఉంచండి. ప్లాస్టిక్ బాటిల్‌లో పెట్టకపోవడమే మంచిది. అలాగే ఆయిల్‌ని ఎండలో పెట్టండి. పెద్దవారు ఏదైనా బ్యూటీ ప్రోడక్ట్ వాడే ముందు ప్యాచ్ టెస్ట్ చేస్తాం. కొంచెం తీసుకుని చేతికి రాస్తారు. అలానే ఇప్పుడు రాయండి. ఏం ఇబ్బంది లేకపోతే అప్పుడు మాత్రమే వాడండి. వాడే ముందు కూడా ఓ సారి వారి చేతిపై కాస్తా రాసి చూడండి. ఎలాంటి సమస్య రాకపోతే అప్పుడు జుట్టుకి, చర్మంపై మసాజ్ చేసి స్నానం చేయించండి. అయితే ఎక్కువ రోజులు నూనెని వాడొద్దు. ఎప్పటికప్పుడు తాజాగా తయారు చేసిన నూనెని మాత్రమే వాడండి. అయితే, ఇవన్నీ కూడా స్వచ్ఛమైనవి వాడితే మరీ మంచిది.





# పిల్లల్ని ఇలా అస్సలు కూర్చోనివ్వకండి..



మనం కూర్చునే పొజిషన్‌ని బట్టి కూడా హెల్త్ కండీషన్ ఉంటుంది. ఈ నేపథ్యంలోనే పిల్లలు ఒక్కోసారిఆకారంలో కూర్చుంటారు. అలాంటప్పుడు ఏం జరుగుతుంది.. ఏమైనా సమస్యలొస్తాయా.. రాకుండా ఏం చేయాలో తెలుసుకోండి.

పిల్లలకి ఎన్నో అలవాట్లు ఉంటాయి. వారు తెలిసి తెలియక చేసే కొన్ని పనులు పెద్దవారికి చాలా ఇష్టం. వారి బుజ్జి బుజ్జి మాటలు, బుడి బుడి నడకలు, కాస్తా తింగరి చేష్టలు ఇలాంటివన్నీ కూడా వారు ఎదుగుతున్న క్రమంలో పెద్దవారు బాగా ఎంజాయ్ చేస్తారు.

పిల్లలు కూర్చునే విధానంలో చాలా కొత్తదనం ఉంటుంది. ఒక్కోరోజు ఒక్కోలా కూర్చుంటారు. అలా కూర్చునే విధానంలో %ఔ% ఆకారంలో కూర్చుంటారు. ఇది కాస్తా వింతగా ఉన్నా మనకి ఆశ్చర్యకరంగా ఉంటుంది. ఇలా పిల్లలు కూర్చోగలరు కానీ, పెద్దలు కూర్చోలేరు. పిల్లలు ఎంతసేపైనా ఇలా కూర్చోగలరు. కానీ, నిజానికి అస్సలు అలా కూర్చోకూడదని చెబుతున్నారు నిపుణులు. ఇలా కూర్చుంటే వెంటనే వారిని అలా కూర్చోకూడదని తెలియజేయాలి. ఏం జరుగుతుందంటే.. కొంత మంది పిల్లలు కాస్తా తక్కువ సమయం ఇలా కూర్చుంటే.. మరికొంత మంది పిల్లలు ఎక్కువసేపు ఇలా కూర్చుంటారు. అయితే, ఇదే అలవాటుగా మారితే అది వారి శరీర ఆకృతి, కదలికలపై కూడా ప్రభావం చూపుతుంది. ఇలా కూర్చున్నప్పుడు కండరాలు బలపడవు. ఎందుకంటే ఈ భాగంలోని కండరాలు ఎలాంటి పనిచేయవు. ఇలా కూర్చుంటే వెన్నెముక కండరాలు బలహీనమవుతాయి. ఈ పోశ్చర్ కారణంగా కండరాలు వంకరగా మారతాయి.

ఈ పోశ్చర్‌లో కూర్చున్న పిల్లలకి ఎముకలకి సంబంధించిన వ్యాధులు, యాంటీరియర్ క్రూసియేట్ లిగమెంట్ సమస్యలు, వెన్నునొప్పి మొదలైన సమస్యలొస్తాయి. కూర్చున్నప్పుడు బ్యాలెన్స్ తగ్గుతుంది. దీంతో ఎదుగుదల ఉండదు. నడిచేటప్పుడు పాదాల ఎదుగుదల ఉండదు. నడుము సమస్యలు, నడుము బలహీనంగా మారడం, కండరాల బలహీనమవ్వడం వంటి సమస్యలొస్తాయి. సెరిబ్రల్ పాల్సీ ఉన్న పిల్లలు, బ్రెయిన్ ఎదుగని పిల్లలు, తొడ కండరాల సమస్యలు ఉన్న పిల్లలు కూడా ఈ విధంగా కూర్చుంటారు.

పిల్లలు ఇలా కూర్చున్నప్పుడు వెంటనే వారికి చెప్పి మామూలుగా కూర్చోమని చెప్పాలి. అదే విధంగా, బయటకి వెళ్ళి ఆడుకోమనండి. ఎక్కువసేపు ఒకే పోశ్చర్‌లో కూర్చోకుండా చూడండి. అవసరమనుకుంటే డాక్టర్స్ హెల్ప్ తీసుకోండి. పిల్లలు ఈ పొజిషన్‌లో కూర్చోకుండా చూడండి. ఒక్కసారిగా ఈ అలవాటుని దూరం చేయాలంటే కష్టం. కానీ, మెల్లిమెల్లిగా ఈ అలవాటుని దూరం చేయండి.

ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# అబార్షన్ కావాలని ట్యాబ్లెట్స్ వాడుతున్నారా..

అబార్షన్ చేయించుకునేందుకు నేడు ఎన్నో మార్గాలు ఉన్నాయి. ఇందులో ట్యాబ్లెట్స్ వేసుకోవడం కూడా ఓ పద్ధతి. దీని గురించి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటో పూర్తి వివరాలు తెలుసుకోండి.

కొంతమంది పిల్లలు అప్పుడే వద్దనుకుంటారు. అలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అయినా ప్రెగ్నెంట్ అయితే.. ముందుగా డాక్టర్‌ని సంప్రదించాలి. అంతేకానీ, సొంత వైద్యం వాడొద్దు. వీటితో పాటు ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలో వర్తుర్ మణిపాల్ హాస్పిటల్ గైనకాలజీ కన్సల్టెంట్ డా. హీరా మర్ది మాటల్లో తెలుసుకోండి. గర్భస్రావం అనేది గర్భంలో ఏర్పడిన పిండాన్ని తీసేయడం. ఇందుకోసం డాక్టర్స్ 10 వారాల వరకూ గర్భాన్ని తొలగించడానికి ట్యాబ్లెట్స్‌ని ఇస్తారు. దీని వల్ల గర్భస్రావం తగ్గుతుది. మొదటి ఏడు వారాల్లోపు మాత్రల తో గర్భాన్ని తొలగించడం అవుతుంది.ప్రకారం, మాత్రల్ని వాడి గర్భంలో 7 వారాల, 49 రోజుల్లోగా గర్భ స్రావం చేయొచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థల ప్రకారం, వైద్య గర్భ స్రావానికి 10 వారాల సమయం ఉంటుంది. కానీ, ఇది డాక్టర్స్ మాత్రమే పరీక్షించి చెబుతారు. సాధారణంగా, ఈ సందర్భంల ఎన్ని వారాలు గడిచిపోయాయో తెలుసుకోవడానికి లాస్ట్ పీరియడ్స్ గుర్తుపెట్టుకోవాలి. డాక్టర్స్ ప్రకారం, మీరు నివసిస్తున్న ప్రదేశాలు బట్టి కూడా చట్టాలు భిన్నంగా ఉంటాయి. డాక్టర్స్ సూచించిన ప్రకారం మెడిసిన్ తీసుకుంటే మంచిది. అయితే, ఈ మెడిసిన్ తీసుకునేటప్పుడు మీరు కొన్ని సమస్యల్ని ఎదుర్కునే అవకాశం ఉంది. అవి హార్మోన్ల మార్పులు, తిమ్మిర్లు, నొప్పులు ఉంటాయి. పీరియడ్స్ టైమ్‌లో బ్లీడింగ్ నార్మల్ కంటే ఎక్కువగా ఉంటుంది. ఇది మాత్రమే కాదు. రక్తస్రావం మరికొన్ని రోజులు ఎక్కువగా ఉండొచ్చు. కొందరికి విపరీతమైన వికారం, అలసట, బలహీనత కూడా ఉంటుంది. ఇది కొద్దిగా ఉంటాయి. చాలా రోజుల పాటు సమస్య ఉంటే డాక్టర్‌ని సంప్రదించడం మంచిది. మీరు అబార్షన్ గురించి వెళ్ళినప్పుడు డాక్టర్స్ అవసరమైన చర్యలు తీసుకుంటారు.



# రైతులను దెబ్బతీస్తున్న తుఫాన్లు !

మరో తుఫాన్ ద్విత్వాహ్ దూసుకుని వస్తోంది. అంది ఎంతటి బీభత్సం సృష్టిస్తుందో అన్న బెంగపట్టుకుంది.

తుఫాన్లు వచ్చినప్పుడల్లా రైతన్నలు వణుకుతున్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఏ ఒక్క రైతుకు సక్రమంగా నష్టపరిహారం అందడం లేదు. అందుకే తుఫాన్లు వస్తున్నాయంటే రైతులకు కన్నీరు రావడంతో పాటు, కంటిమీద కునుకు లేకుండా పోతోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఊకదంపుడు ఉపన్యాసాలతో రైతులను ముంచేస్తున్నారు. అటు కేంద్రం ఆలస్యంగా సర్వే బృదాలను పంపడం, వారు లెక్కలు వేసి పంపే అరకొర సాయం ఎప్పుడో రైతుల ఖాతాల్లోకి పడుతుందో తెలియని దుస్థితి ఉంది. అందుకే ఇప్పుడు పంటలను త్వరగా అమ్ముకునే దుస్థితిలో ఉన్నారు. తుఫాన్ రానుందన్న హెచ్చరికలతో ధాన్యం నూర్పి అమ్మకాలు సాగిస్తున్నారు. తీరప్రాంతం ప్రకృతి విపత్తులకు శాశ్వత కేంద్రంగా మారింది. రైతులు, వ్యవసాయ కార్మికులు, మత్స్యకారులతో పాటు వివిధ వృత్తులపై ఆధారపడే లక్షలాది మంది ప్రతి ఏటా ఏదో రకంగా నష్టపోతూనే ఉన్నారు. భౌగోళిక పరిస్థితుల కారణంగా సహజ విపత్తుల కడలిలో మనుగడ సాగించక తప్పని స్థితి దాపురించింది. ప్రతి ఏడాది రాష్ట్రంపై తుపాన్లు విరుచుకుపడుతున్నాయి. ఈ ఏడాది విరుచుకుపడిన మొంథా తుపాను కూడా తీరని నష్టాన్నే మిగిల్చింది. ఇప్పటికీ అనేకమందికి సరైన పరిహారం అందడం లేదు. ప్రభుత్వాలు ప్రకటించే సాయం అరకొరగా ఉంటున్నాయి. ఇటీవల నష్ట తీవ్రతను అంచనా వేయడానికి వచ్చిన కేంద్ర బృందానికి రైతులు ఇదే విషయాన్ని వివరించారు. తుపాన్ల కారణంగా రాష్ట్రం తరచూ ప్రభావితమౌతోందని, ముందస్తు హెచ్చరికలు చేస్తున్నా, నష్టాన్ని నివారించలేకపోతున్నామంటూ కేంద్ర బృందానికి సిఎం చంద్రబాబు కూడా చెప్పారు. పెరిగిన సాంకేతికత కారణంగా ప్రాణ నష్టాన్ని గణనీయంగా తగ్గించినప్పటికీ, పంట నష్టాన్ని, ఆస్తి నష్టాన్ని అదుపు చేయడం సాధ్యం కావడం లేదు. పైగా వాతావరణ మార్పుల కారణంగా విపత్తుల తీరు కూడా మారింది. ఊహించని చోట, ఊహించని విధంగా గంటల తరబడి కుండపోతగా వర్షం కురవడం, వాగులు, వంకలు పొంగి అనూహ్య వరదలు చోటు చేసుకోవడం, విపరీతమైన వేగంతో గాలి వీచడం వంటి వైపరీత్యాలు సాధారణంగా మారుతున్నాయి. దీంతో నష్టం భారీగా పెరుగుతోంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. నిజానికి మొంథా తుపాన్ ప్రభావం చాలా తీవ్రంగా ఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారమే రాష్ట్రంలోని 443 మండలాల్లోని 3,109 గ్రామాలు తుపాను బారినపడ్డాయి. దాదాపు 10 లక్షల మంది ప్రజలు తుపాను కారణంగా తీవ్రంగా ప్రభావితమయ్యారు. 1.11 లక్షల మంది నిరాశ్రయులైనారు. 1.61 లక్షల హెక్టార్లలో పంటలు నీట మునిగి, 3.27 లక్షల మంది రైతులు నష్టపోయారు. ప్రభుత్వ ఆస్తులకు జరిగిన నష్టమూ ఉంది. అయితే, ప్రభుత్వం రూపొందించిన ఈ లెక్కల మీద కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవలి మొంథా తుపాను కారణంగా రాష్ట్రంలో 6,384 కోట్ల రూపాయల నష్టం సంభవించినట్లు రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. ఈ మేరకు రూపొందించిన నివేదికలో వ్యవసాయం, మత్స్యకార, చేనేత, పశు సంవర్ధక రంగాలతో పాటు విద్యుత్, రహదారులు, ఇళ్లు, విద్యా సంస్థలు తీవ్రంగా దెబ్బ తిన్నట్లు ప్రభుత్వం పేర్కొంది. తక్షణ సాయంగా 2,622 కోట్ల రూపాయలు విడుదల చేయాలని, తీరప్రాంతంలో సముద్ర కోత నివారణ పనుల కోసం ఉప్పాడకు రూ.323 కోట్లు, విశాఖ సమీప ప్రాంతాలకు రూ.203 కోట్లు, శ్రీకాకుళం ప్రాంతానికి రూ.98 కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని రాష్ట్రం కోరింది. పంటల బీమా లేకపోవడంతో నష్టాన్ని ఉద్దేశపూర్వకంగానే తగ్గించి చూపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్యూమరేషన్ సమయంలో తమను విస్మరిస్తున్నారంటూ కౌలు రైతులు అనేకచోట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంటే నష్ట తీవ్రత మరింతగా పెరిగే అవకాశం ఉంది. గతంతో పోలిస్తే నష్టం అంచనా కోసం కేంద్ర బృంద త్వరగా పర్యటించి, అంచనాలు వేసినా అవి డబ్బురూపంలోకి వచ్చేది ఎప్పుడో చెప్పలేం. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి కేంద్రం సానుకూలంగానే స్పందించిది.



అయితే, ఇదొక్కటే చాలదు. కేంద్ర బృందం పర్యటించినంత మాత్రాన నిధులు ఇచ్చినట్లు కాదు. కష్టకాలంలో రాష్ట్రాన్ని ఆదుకోవాలన్న చిత్తశుద్ధి కేంద్రానికి ఉండాలి. విపత్తుల సమయంలో నష్టపోయిన రైతులకు తక్షణ సాయం అందించే వ్యవస్థ రావాలి. అత్యవసర సాయం కింద ఎంతో, కొంత నిధులు వెంటనే ఇచ్చేలా ఏర్పాటు చేయాలి. ఈ నేపథ్యంలో విపత్తు అంచనాలు లెక్కకట్టేందుకు వచ్చే కేంద్ర బృందం పర్యటన తరువాతైనా కేంద్రం ఉదారంగా స్పందించాలి. రాష్ట్ర ప్రభుత్వం అడిగిన తక్షణ సాయాన్ని వెంటనే విడుదల చేయడంతో

పాటు, పూర్తిస్థాయి పరిహారాన్ని సాధ్యమైనంత త్వరగా విడుదల చేయగలగాలి. హుద్‌హుద్ తుపాన్ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం చూపిన నిర్లక్ష్యాన్ని రాష్ట్ర ప్రజలు మరచిపోలేదు. అటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చూసుకోవాలి. అదే సమయంలో రైతులు, కౌలురైతులతో పాటు నష్టపోయిన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే! ఆ మేరకు అవసరమైతే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి సిద్ధపడాలి. అలాగే ఇందుకోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకుని రావాలి. ప్రత్యేక నిధి ఉంటే తుపాన్ల సమయంలో నష్టపోయిన రైతులకు, ప్రజలను తోణం అదుకునే వీలుంటుంది.

# మాక్ అసెంబ్లీతో కనువిప్పు కావాలి

జగన్‌కు యనమల చురకలు

అమరావతి: విద్యార్థుల మాక్ అసెంబ్లీ జగన్‌కు కనువిప్పు కావాలని మాజీ స్పీకర్, టిడిపి నేత యనమల రామకృష్ణుడు అన్నారు. సభలో ప్రతిపక్షం ఎలా వ్యవహరించిందో చూసైనా వైకాపా అధినేత జగన్ నేర్చుకోవాలని యనమల రామకృష్ణుడు హితవు పలికారు. చిన్న పిల్లలైనా ఎలాంటి తాత్కాలిక, శాశ్వత బహిష్కరణలకు తావివ్వకుండా, ప్రజా సమస్యలను సభలోనే ప్రస్తావిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించారని




గుర్తుచేశారు. కనీసం ఇప్పటికైనా జగన్ అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై చర్చించాలన్నారు. సభ వెలుపల మాట్లాడటం కంటే, ప్రజాప్రతినిధిగా సభలో హాజరై చర్చించడం ముఖ్యమని ఇప్పటికైనా తెలుసుకోవాలని సూచించారు. లేదంటే త్వరలోనే అర్హత

కోల్పోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. బుధవారం అమరావతిలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో విద్యార్థులే ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి సభ నడిపిన విషయం తెలిసిందే.

# మంచికో లెక్క.. చెడుకో లెక్క.. సోషల్ క్రెడిట్ సిస్టం




అదే చైనాలో చేసే ప్రతి తప్పునూ రికార్డు చేసి లెక్క తేల్చేస్తారు. ప్రభుత్వ ఉద్యోగం నుంచి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ దాకా ప్రతిదాంట్లో కొర్రీ పెట్టేస్తారు. వారి వివరాలను బహిర్గతం చేసి పరువును బజారుకీడ్చేస్తారు. తీసుకున్న లోన్లు, వాడిన క్రెడిట్ కార్డుల బిల్లులు సక్రమంగా కడుతున్నామా? అనేదానికి ఓ లెక్క ఉంది. అదే క్రెడిట్ స్కోర్. అది మన ఆర్థిక క్రమశిక్షణకు సూచిక. మరి వ్యక్తిగత క్రమశిక్షణకు కొలమానమేంటి? ఈ ప్రశ్న చైనాలో పాలకులకు వచ్చింది. అందుకే వాళ్లు ప్రజల వ్యవహారశైలికి కూడా స్కోర్ పెట్టేశారు. దీన్ని సోషల్ క్రెడిట్ సిస్టం అన్నారు. ఎవరైనా హత్యలు, దోపిడీలు, అవినీతి వంటి నేరాలు చేసిన వారిపై చైనా చట్టాల ప్రకారం అతి తీవ్ర చర్యలు ఉంటాయి. దీంతోపాటు పౌరులు ప్రతిఒక్కరూ బాధ్యతగా ఉండి తీరాలని భావించిన ఆ ప్రభుత్వం ఈ వ్యవస్థపై అనేక సంవత్సరాలు కసరత్తు చేసి 2020లో ఈ సిస్టంను కొలిక్కితెచ్చింది. సోషల్ క్రెడిట్ సిస్టమ్‌ను నేషనల్ డెవలప్‌మెంట్ అండ్ రిఫార్మ్స్ కమిషన్, పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా, సుప్రీం పీపుల్స్ కోర్టు నిర్వహిస్తాయి.

చైనాలో అడుగడుగునా ఉన్న హైటెక్ సీసీ కెమెరాలు ప్రతి ఒక్కరి కదలికలపై నిఘా వేసి ఉంచుతాయి. అందరి ఫేస్ డేటా ముందుగానే రికార్డు చేసి ప్రభుత్వం అధీనంలో ఉంటుంది కాబట్టి... ఎవరైనా, ఏదైనా తేడా చేస్తే వెంటనే దాన్ని ఫేస్ డేటాతో పోల్చి చూస్తారు. పోలీసులు, బ్యాంకులు, ఉద్యోగం చేసే సంస్థలు, అధికారిక వ్యవస్థల నుంచి కూడా వ్యక్తిగత డేటా తీసుకుంటారు. వీటన్నిటి ఆధారంగా స్కోర్ ఇస్తారు.

డేటా విశ్లేషణ నిరంతరం జరుగుతుంటుంది. అందుకే స్కోర్ శాశ్వతంగా ఒకేలా ఉండదు. వారి ప్రవర్తనను బట్టి మారుతూ ఉంటుంది. మంచి పనులు చేసినప్పుడు పెరగొచ్చు. వ్యతిరేక చర్యలకు పాల్పడితే తగ్గిపోవచ్చు. ఈ వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వ్యక్తిగతంగా తెలియపరుస్తారు. సోషల్ క్రెడిట్ స్కోర్ వల్ల ఎవరికి వారు అప్రమత్తంగా, బాధ్యతగా ఉంటారని చైనా పాలకులు భావిస్తున్నారు. అయితే దీనివల్ల వ్యక్తిగత స్వేచ్ఛకు తీవ్ర ఆటంకం కలుగుతోందని, పౌరహక్కులకు నష్టం జరుగుతోందన్న విమర్శలూ లేకపోలేదు.

### ఎలా ఉంటే... పైపైకి...

ప్రకృతి వైపరీత్యాల వంటి సమయంలో సాహసోపేతమైన పనిచేసి పది మందికీ ఉపయోగ పడితేస్థిరమైన ఆర్థిక స్థితి, క్రెడిట్ హిస్టరీ కలిగి ఉంటే

పేదవాళ్లకు సాయం చేసిన రికార్డు ఉంటేసోషల్ మీడియాలో ప్రభుత్వానికి మద్దతుగా పోస్టులు ఉంటే.. రక్తదానం చేసి ఉంటే..ఇరుగు, పొరుగు వాళ్లతో సహృదయంతో ఉండడం వల్ల కుటుంబంలో పెద్దవాళ్లను జాగ్రత్తగా చూసుకుంటున్న వారికి దానధర్మాలు, ఇతర సామాజిక కార్యక్రమాలకు నేతృత్వంవహిస్తే...

### ఏం చేస్తే... పాతాళానికి...

ట్రాఫిక్ ఉల్లంఘనలు, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే..ప్రభుత్వ వ్యవస్థలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు నిర్వహిస్తే.అమ్మ, నాన్నలను సక్రమంగా చూసుకోకుంటే...సోషల్ మీడియాలో ప్రభుత్వ వ్యతిరేక పోస్టులుపెడితేఇంటర్‌నెట్ ద్వారా రూమర్లను వ్యాప్తిచేస్తుంటేచేసిన తప్పులకు పశ్చాత్తాపం లేకుండా ఉన్నవారికిసాంస్కృతిక హననం చేస్తుంటే...ఆన్‌లైన్ గేమ్స్‌లో మోసం చేస్తే..

### మంచి స్కోర్‌లు వస్తే...

విద్యా సంస్థల్లో సీట్లు, ఉద్యోగాల్లో ప్రాధాన్యంరుణాలు తేలిగ్గా పొందొచ్చుఅద్దె కార్లు, సైకిళ్లను డిపాజిట్ లేకుండానే తీసుకోవచ్చుజిమ్ ఉచితం ప్రజారవాణాలో ఛార్జీలు తక్కువఆసుపత్రుల్లో ముందు వరస. తక్కువ సమయంలోనే వైద్యం వేగంగా ఉద్యోగోన్నతిప్రభుత్వం కల్పించే గృహ సదుపాయాల్లో ప్రాధాన్యంకొన్ని రకాల పన్ను రాయితీలు

### తక్కువ స్కోర్ వస్తే...?

లైసెన్సులు, పర్మిట్ల జారీ ఆలస్యమవుతుందిహైస్పీడ్ రైళ్లు, విమాన ప్రయాణాల్లో నిబంధనలుబ్యాంకు రుణాలు తొందరగా రావుప్రభుత్వ ఉపాధి మార్గాలకు దారులు మూసుకుపోయినట్లేప్రైవేటు విద్యా సంస్థల్లోనూ ప్రవేశాలు కష్టమే.వారి ఐడీ నంబర్లను బ్లాక్ లిస్టులో పెట్టడం ద్వారా అందరికీ వీరి గురించి తెలిసేలా చేస్తారు.

# అమరావతిని అద్భుత రాజధానిగా నిర్మాణం



**భూములు ఇచ్చిన రైతుల త్యాగాలను మరువలేం**

**అమరావతిలో స్వామి ఆలయానికి చంద్రబాబు శంకుస్థాపన**

**రెండుదశల్లో రూ.260 కోట్లతో నిర్మిస్తామని ప్రకటన**

అమరావతి: దేవతల రాజధాని అమరావతి అయితే... ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మనం నిర్మించుకుంటున్న రాజధాని అంతలా ఉంటుందని అన్నారు. అన్ని అడ్డంకులు అధిగమించి ముందుకు సాగుతున్నామని అన్నారు.

రాజధానిలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణకు సీఎం చంద్రబాబు గురువారం భూమి పూజ చేశారు. అనంతరం ఓం నమో వేంకటేశాయ అంటూ సీఎం చంద్రబాబు ఉపన్యాసాన్ని ప్రారంభించారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ఈ యుగంలో ఏపీలో అవతరించారన్నారు. 2019లో ఆలయాన్ని నిర్మించాలని సంకల్పం చేశామని గుర్తుచేశారు. ఈ ప్రాంతానికి పేరు పెట్టినప్పుడే వేంకటేశ్వర స్వామి తన ద్వారా సంకల్పించారని తెలిపారు. ఇక్కడి రైతాంగం 29 వేల మంది 33,000 ఎకరాల భూమిని స్వచ్ఛందం గా ఇచ్చారని.. వారిని అభినందిస్తూ ధన్యవాదాలు తెలియజేశారు. వారికి ఆ సంకల్పాన్ని వేంకటేశ్వర స్వామి కల్పించారన్నారు. కృష్ణానది తీరాన పవిత్రమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్మితమైందని తెలిపారు. 1983లో తిరుమలలో అన్నదానాన్ని ఎన్టీఆర్ ప్రారంభిస్తే.. 2003లో ప్రాణదానం కార్యక్రమాన్ని స్విమ్స్‌లో ప్రారంభించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. 'మా ఇంటి దైవం వేంకటేశ్వర స్వామి... మా ఇంటి

నుంచి చూస్తే ఆయన నామాలు కనిపిస్తాయి' అని చెప్పుకొచ్చారు. ఎప్పుడూ కూడా వేంకటేశ్వర స్వామికి అప్రతిష్ట పాలు తెచ్చే పనిని చెయ్యనని.... ఎవరినీ చేయనివ్వనని స్పష్టం చేశారు. వేంకటేశ్వర స్వామి వద్దకు ఎప్పుడు వెళ్ళినా క్యూ లైన్‌లోనే వెళతానని తెలిపారు. ముఖ్యమంత్రిగా కాదు... భక్తుడిగా వెళతానని సీఎం అన్నారు. కొందరు తప్పులు చేస్తారని.. తప్పు చేసిన వారికి ఇంకో జన్మలో శిక్ష ఉంటుందను కుంటారని.. అయితే తప్పు చేస్తే మాత్రం వేంకటేశ్వర స్వామి ఈ జన్మలోనే శిక్షిస్తారన్నారు. గడచిన ప్రభుత్వం విధ్వంసం తప్ప మంచి చేసిన పరిస్థితులు లేవని విమర్శించారు. ఐదేళ్లు ఇక్కడ రైతులకు నరకాన్ని చూపించారన్నారు. వేంకటేశ్వర స్వామిని రైతులు నమ్ముకున్నారని.. న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు పాదయాత్ర చేసిన ఈ ప్రాంత రైతులను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ దేవాలయాన్ని రూ.260 కోట్లతో పూర్తి చేస్తామన్నారు. తిరుపతి ప్రాంగణం తరహాలోనే ఇక్కడ గుడిని నిర్మిస్తామని.. రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేస్తామని ప్రకటించారు. దేవాలయాల నిర్మాణానికి దాతలు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యం, ఆనందం, సంపద ప్రతి ఒక్కరికి అందించాలని వేంకటేశ్వర స్వామి ప్రార్థిస్తున్నానని అన్నారు. దేవతల రాజధాని అమరావతి నమూనాగా ఈ అమరావతి ఉండాలని వేంకటేశ్వర స్వామిని కోరుతున్నట్లు తెలిపారు. రెండు దశల్లో రూ.260 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు జరగనున్నాయి. ఆలయ ప్రాకారం, మహా రాజగోపురం, మండపాలు, ఆంజనేయస్వామి ఆలయాల నిర్మాణం జరగనుంది. మాడ వీధులు, అన్నదాన కాంప్లెక్స్ తదితర నిర్మాణాలకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. మొదటి దశలో రూ.140 కోట్లు వ్యయంతో వివిధ పనులు నిర్వహించనున్నారు. రూ.92 కోట్లతో ఆలయం చుట్టూ మహాప్రాకారం నిర్మాణం జరగనుంది. ఏడంతస్తుల మహా రాజగోపురం, ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, ఆంజనేయ స్వామి ఆలయం, పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్‌ల నిర్మించనుండగా.. వీటి నిర్మాణాలకు రూ.48 కోట్లు ఖర్చు చేయనున్నారు. శంకుస్థాపన కార్యక్రమంలో దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మంత్రి నారాయణ, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, పలువురు ఎమ్మెల్యేలు, టీటీడీ బోర్డు మెంబర్లు, రైతులు పాల్గొన్నారు. ఇందులో రూ.92 కోట్లతో ఆలయం చుట్టూ ప్రాకారాన్ని నిర్మిస్తారు.

2014-19 మధ్య తెదేపా ప్రభుత్వం శ్రీవారి ఆలయాన్ని రూ.185 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయగా 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా.. దానిని రూ.36 కోట్లకు కుదించింది.

# ఫ్యాన్స్‌కు బాలయ్య 'డబుల్' ట్రీట్..



బాలకృష్ణ ప్రస్తుతం హిట్ కాంబినేషన్ ను రిపీట్ చేస్తున్నాడు. తనకు ఇప్పటికే తనకు సింహా, లెజెండ్, అఖండ వంటి హిట్స్ ఇచ్చిన దర్శకుడు బోయపాటి శ్రీనుతో నాల్గోసారి 'అఖండ 2 తాండవం' సినిమాతో పలకరించబోతున్నాడు. ఈ సినిమా డిసెంబర్ 5న ప్యాన్ ఇండియా లెవల్లో తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ, భోజ్ పురి, అవథ్ భాషల్లో విడుదల కాబోతుంది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ట్రైలర్ అఖండ 2 తాండవం పై అంచనాలు పెంచేశాయి. ఈ సినిమా తెలుగు రాష్ట్రాలతో పాటు హిందీలో భారీ బిజినెస్ చేసినట్టు సమాచారం. అంతేకాదు బాలకృష్ణ కెరీర్ లో తొలి ప్యాన్ ఇండియా చిత్రం ఇదే కావడం గమనార్హం. ఓ హీరో సినిమా 65 యేళ్ల వయసులో ప్యాన్ ఇండియా లెవల్లో విడుదల కావడం అనేది మాములు విషయం కాదు. రజనీకాంత్, కమల్ హాసన్, చిరంజీవి, మోహన్ లాల్ తర్వాత ఈ ఏజ్ లో ప్యాన్ ఇండియా వ్యాప్తంగా తన సినిమాను విడుదల చేసిన సీనియర్ హీరోగా బాలయ్య రికార్డులకు ఎక్కాడు. తాజాగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో చేస్తోన్న చిత్రంలో చారిత్రక పాత్రలో కనువిందు చేయబోతున్నాడు. ఈ మూవీలో బాలకృష్ణ మరోసారి డ్యూయల్ రోల్లో చేయబోతున్నట్టు తెలుస్తుంది. ఇద్దరు రాజులు కత్తితో పట్టుకున్న ఫోటో ను విడుదల చేశారు. వీరసింహారెడ్డి తర్వాత మరోసారి గోపీచంద్ మలినేనితో మరోసారి డ్యూయల్ రోల్ ఫార్ములాతోనే ఆడియన్స్ ముందుకు రాబోతున్నాడు. ఇక బాలయ్య, బోయపాటి శ్రీను విషయానికొస్తే.. వీళ్ల కాంబినేషన్ లో వచ్చిన అన్ని సినిమాల్లో బాలకృష్ణ డ్యూయల్ రోల్స్ చేయడం విశేషం. తాజాగా గోపీచంద్ మలినేని .. బాలకృష్ణ తో చేయబోతున్నది చారిత్రక నేపథ్యమున్న సినిమా. ఈ సినిమా పూజా కార్యక్రమానికి ఏపీ మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ హాజరై స్క్రిప్ట్ ను నిర్మాతలకు అందజేశారు. బి.గోపాల్ తొలి షాట్ కు క్లాప్ కొట్టారు. బాలయ్య చిన్న కూతురు తేజస్విని కెమెరా స్విచ్చాన్ చేశారు. ఫస్ట్ షాట్ కు బాబీ, బోయపాటి శ్రీను, బుచ్చిబాబు సమిష్టిగా డైరెక్ట్ చేశారు. ఈ కార్యక్రమానికి స్టార్ దర్శకులు, అనేక మంది నిర్మాతలు హాజరయ్యారు.



# ఆన్‌లైన్ వేధింపులపై సమంత పోరాటం



ప్రముఖ నటి సమంత, మహిళలపై ఆన్‌లైన్‌లో పెరుగుతున్న వేధింపులను ఎదుర్కోవడానికి ముందుకు వచ్చారు. ఈ లక్ష్యంతో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో పనిచేస్తున్న 'యూఎన్ విమెన్ ఇండియా'తో కలిసి పనిచేయాలని నిర్ణయించారు. మహిళలపై డిజిటల్ ప్రపంచంలో జరుగుతున్న హింసను నివారించేందుకు నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకూ జరుగనున్న 16 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో తాను పాల్గొంటున్నట్లు సమంత ఇప్పటికే తెలియజేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా తన 37 మిలియన్ల అనుచరులను ఉద్దేశించి మాట్లాడిన ఆమె, ఆన్‌లైన్ వేధింపులపై తన అనుభవాలను వెల్లడించారు. "సోషల్ మీడియాలో అసభ్య వ్యాఖ్యలు, బెదిరింపులు, డీప్ ఫేక్ చిత్రాలు వంటి అనేక రూపాల్లో మహిళలు దాడులకు గురవుతున్నారు. గతంలో ప్రత్యక్షంగా జరిగే ఈ వేధింపులు ఇప్పుడు డిజిటల్ ప్రపంచానికి మారాయి. ఇవి మనసును దెబ్బతీసేలా, ఆత్మవిశ్వాసాన్ని తగ్గించేలా ఉంటాయి," అని సమంత భావోద్వేగంతో తెలిపారు. తాను కూడా ఇలాంటి పరిస్థితులను పలుమార్లు ఎదుర్కొన్నానని చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం మహిళల్లో ఆన్‌లైన్ హింసపై అవగాహన పెంపొందించడం అని సమంత వివరించారు. డిజిటల్ వేధింపులను అరికట్టేందుకు మరింత ప్రభావవంతమైన వ్యవస్థలు, కఠినమైన చట్టాలు తప్పనిసరిగా అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. యూఎన్ విమెన్ ఇండియా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగం కావడం తనకు గర్వకారణమని సమంత పేర్కొన్నారు.

# రామ్‌ను లవ్ యూ అనేసిన భాగ్యశ్రీ

ఇక రెండ్రోజుల క్రితం విశాఖపట్నంలో జరిగిన ఆంధ్రా కింగ్ తాలూకా మ్యూజిక్ కాన్సర్ట్‌లో భాగ్యశ్రీ మాట్లాడుతూ.. రామ్‌పై ప్రశంసల వర్షం కురిపించింది. మీరు కింగ్ ఆఫ్ హార్ట్స్... ఐ లవ్ యూ అంటూ అందరిముందు ఓపెన్ అయ్యింది. దాంతో భాగ్యశ్రీ – రామ్‌ల మధ్య ఏదో జరుగుతుందని జనాలు ఫిక్స్ అయ్యారు. ఇంత జరుగుతున్నా రామ్ వైపు నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం కూడా అనేక అనుమానాలకు తావిచ్చింది. తాజాగా భాగ్యశ్రీ భోర్సేతో ప్రేమాయణంపై రామ్ పోతినేని స్పందించారు. ఆంధ్రా కింగ్ తాలూకా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఛానెల్‌తో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 16 ఏళ్లకే కెరీర్ ప్రారంభించారు, చాలామంది హీరోయిన్స్‌తో వర్క్ చేశారు. ఇప్పటి వరకు మీ గురించి ఒక్క రూమర్ లేదు.. కానీ ఈ ఫిల్మ్‌కు ఎందుకో రూమర్స్ బయటికొచ్చాయని ఓ విలేకరి ప్రశ్నించారు. దీనికి రామ్ స్పందిస్తూ.. ఈ సినిమాకు పాట రాసినప్పటి నుంచి ఇది స్టార్ట్ అయ్యింది. లేకపోతే ఎందుకు స్టార్ట్ అవుతుంది. ఇప్పటి వరకు పాట రాయలేదు, ఫస్ట్ టైం పాట రాశా. ఈ సాంగ్ రాసేసరికి హీరోయిన్ ఎంపిక కూడా జరగలేదని రామ్ తెలిపారు. దాంతో భాగ్యశ్రీ భోర్సేతో తాను డేటింగ్ చేస్తున్నట్లుగా వస్తున్న ఊహాగానాలకు రామ్ పోతినేని చెక్ పెట్టినట్లయ్యింది. కాగా కెరీర్‌లో చాలా మంది హీరోయిన్లతో వర్క్ చేసినప్పటికీ రామ్ గురించి పెద్దగా ఎలాంటి రూమర్స్ రాలేదు. అలాంటిది భాగ్యశ్రీ భోర్సేతో ఆయన డేటింగ్ చేస్తున్నాడంటూ వార్తలు రావడం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. దీనికి కారణాలు లేకపోలేదు. రామ్, భాగ్యశ్రీలు పోస్ట్ చేసిన ఫోటోలు, వీడియోలలో బ్యాక్‌గ్రౌండ్, వస్తువులు ఒకేలా ఉండటంతో వీరిద్దరి మధ్య ఏదో జరుగుతుందన్న రూమర్స్‌కు బలం చేకూరేలా చేశాయి. ఇక ఎన్నడూ లేని విధంగా రామ్ పోతినేని రచయితా మారి ఈ సినిమా కోసం ఓ సాంగ్ కూడా రాశాడు. ఇది భాగ్యశ్రీని ఉద్దేశించి రాసినదేనని గాసిప్స్ వైరల్ అయ్యాయి.



# ఆస్కార్ రేసులో మహావతార్ నరసింహా..!

సినీ ప్రపంచంలో సంచలనాన్ని రేపిన యానిమేషన్ చిత్రం 'మహావతార్ నరసింహా' విడుదలైన సమయంలో,భారత్‌లో యానిమేషన్ సినిమాలు పెద్దగా ఆదరణ పొందవని భావన ఉండేది. అయితే ఆ అంచనాలను పూర్తిగా తారుమారు చేస్తూ ఈ చిత్రం అద్భుతమైన విజయాన్ని అందుకుంది. అశ్విన్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీని హెూం బలే సంస్థ సుమారు రూ.40 కోట్ల బడ్జెట్‌తో నిర్మించింది. థియేటర్లకు వచ్చిన వెంటనే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకున్న ఈ సినిమా, దేశవ్యాప్తంగా భారీ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. దీర్ఘకాలిక ప్రదర్శనలో రూ.325 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి అనేక రికార్డులను తిరగరాసింది. ఇప్పటికే తనదైన మార్క్ వేసుకున్న 'మహావతార్ నరసింహా' ఇప్పుడు మరో అరుదైన ఘనతను అందుకుంది ు అదే ఆస్కార్ రేసులో ప్రవేశించడం. ఇటీవల ప్రకటించిన ఆస్కార్ ప్రాథమిక జాబితాలో ఈ చిత్రానికి స్థానం దక్కింది. యానిమేషన్ విభాగంలో మొత్తం 35 చిత్రాలు నామినేషన్ కోసం పోటీపడుతున్నాయి. ఆ జాబితాలో 'మహావతార్ నరసింహా' కూడా ఉండటం గర్వకారణం. ఈ 35 చిత్రాల్లోంచి ఒక్కటిని అధికారిక నామినేషన్ కోసం ఎంపిక చేస్తారు. ఆ ఎంపికలో 'మహావతార్' నిలిస్తే, ఇండియా నుంచి ఆస్కార్ నామినేషన్‌కు ఎంపికైన తొలి యానిమేషన్ చిత్రం అనే చరిత్ర సృష్టిస్తుంది. అంతేకాక, నామినేషన్ దశను దాటితే, అవార్డు అందుకునే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# చిన్న సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసింది



అఖిల్ రాజ్, తేజస్వినీ ప్రధాన జంటగా నటించిన 'రాజు వెడ్స్ రాంబాయి' విడుదలైన వెంటనే ప్రేక్షకుల ప్రేమను సంపాదించి, థియేటర్లలో విజయవంతంగా దూసుకుపోతోంది. హృదయాన్ని హత్తుకునే ప్రేమకథగా విమర్శకులు, ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు అందుకుంటోంది. మొదటి రోజు నుంచే మంచి ఓపెనింగ్స్ నమోదవడంతో ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద దృఢమైన స్థాయి సాధించింది. తాజాగా బయటకు వచ్చిన వసూళ్ల సమాచారం ప్రకారం, ఈ సినిమా మొదటి మూడ్రోజుల్లో రూ. 7.28 కోట్ల గ్రాస్ రాబట్టింది. ప్రత్యేకత ఏమిటంటే రోజు రోజుకు కలెక్షన్లు పెరుగుతూ వస్తుండటం. తొలి రోజు కంటే రెండో రోజు, రెండో రోజు కంటే మూడో రోజు కలెక్షన్లు మరింత మెరుగ్గా రావడం చిత్ర విజయాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది. డా. నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాముఖి సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్‌పై ఈ చిత్రాన్ని వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మించారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహించిన ఈ సినిమాను వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్‌పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ భారీగా థియేటర్లలో విడుదల చేశారు. ఈ చిత్రంలో అఖిల్ రాజ్, తేజస్వినీ రావ్‌తో పాటు శివాజి రాజా, చైతు జొన్నలగడ్డ, అనిత చౌదరి, కవిత శ్రీరంగం తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు.




# ఎన్టీఆర్ సినిమా టైటిల్ డ్రాగన్ కాదా?

టాలీవుడ్ యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ – 'కేజీఎఫ్' డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో తెరకెక్కుతున్న సినిమా 'డ్రాగన్ '. ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ పాన్–ఇండియా మూవీపై సినీ వర్గాల్లో భారీ హైప్ క్రియేట్ అయింది. ఈ మూవీలో 'కాంతార' బ్యూటీ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ఫస్ట్ లుక్‌లు అభిమానుల్లో అంచనాలను ఆకాశానికి చేరాయి. అయితే, ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ కు 'డ్రాగన్' అనే పేరు ఫైనల్ కాలేదని నిర్మాతలు చెప్పడం హాట్ టాపిక్ గా మారింది. ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ చ%చీ=%31. ప్రస్తుతం వర్కింగ్ టైటిల్ 'డ్రాగన్' అనే పేరు పెట్టారు. ఈ సినిమా 2024 చివర్లో అధికారికంగా అనౌన్స్ అయినప్పటికీ, ప్రిత్విరాజ్ సుకుమారన్, రాజమౌళి వంటి వాళ్లు 'డ్రాగన్' అని పలు సందర్భాల్లో ప్రస్తావించడంతో ఆ పేరే ఫైనల్ అన్న అభిప్రాయం ఏర్పడింది. దీంతో యాక్షన్, మాస్ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకులను థియేటర్లలో కట్టిపడేస్తుందని ఇండస్ట్రీలో గట్టి నమ్మకం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ మూవీ టైటిల్ ఫైనల్ కాలేదని నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్ స్పష్టం చేశారు.తాజాగా నిర్మాత మైత్రి రవి ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.." 'డ్రాగన్' కేవలం టెంటేటివ్ టైటిల్స్‌లో ఒకటి మాత్రమే. ఇంకా చాలా ఆప్షన్స్ పరిశీలిస్తున్నాం. మూవీ స్కేల్, ఎన్టీఆర్ క్యారెక్టర్ డిమాండ్‌కు తగ్గట్టు అంతర్జాతీయ స్థాయి టైటిల్ ఫిక్స్ చేస్తాం" అని తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ జోరుగా సాగుతోంది. ఆఫస్ట్ షెడ్యూల్ పూర్తయిన తర్వాత ఆఫ్రికాలో భారీ షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. 2026లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఎన్టీఆర్ కెరీర్‌లో ఇది ఒక యూనివర్సల్ బ్లాక్‌బస్టర్ అవుతుందని టాలీవుడ్ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.అయితే ఇప్పుడు మూవీ నిర్మాతల కామెంట్స్ తో ఇంతకీ సినిమా టైటిల్ ఏంటీ? అనే చర్చ మొదలైంది. ఇండస్ట్రీలో ఏ విషయం దాచాలని ప్రయత్నించినా.. బయటపడకుండా కాపాడటం చాలా కష్టం. ముఖ్యంగా మూవీ అప్డేట్స్, టైటిల్స్ విషయంలో మూవీ మేకర్స్ ఎంత జాగ్రత్త పడినా.. ఎప్పుడో ఒక్కసారి బయటపడుతునే ఉంటాయి. గతంలో కొరటాల శివ – మెగాస్టార్ చిరంజీవి కాంబో మూవీ ఆచార్య సినిమా టైటిల్‌ను, అధికారికంగా ప్రకటించే ముందే చిరంజీవి స్వయంగా ఒక ఈవెంట్‌లో పొరపాటున

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,